




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 24 | సంచిక : 32 | ది. 30-3-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు....

- భవిష్యత్ అవసరాలకు తగినట్లు విస్తరణ, నూతన రోడ్లు నిర్మించాలి..
- హెచ్ఆర్‌డీసీఎల్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 29 (వార్తాప్రభ) :** హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్ఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలం!

- కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతా
- పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది మా విధానం
- పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి
- సంక్షేమ సారధి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న
- టిడిపి ఆవిర్భావ సభలో ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**అమరావతి,మార్చి 29 (వార్తాప్రభ) :** పసుపు జెండా మనకు ఎమోషన్...43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టిఆర్.

**కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం..** విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేసారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టిడిపి, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43ఏళ్లుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం.

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్..** సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అన్నారు అన్న సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ - దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ - తెలుగువారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న. రూ.2 లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టిడిపి. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టిడిపి. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది టిడిపి బిసిలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టిడిపి. కుల వివక్ష లేకుండా చేసింది టిడిపి.

**మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!..** మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు - ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్ధానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టిడిపి. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతి చేయడం లో మన కృషి ఉంది. జిఎంసి బాలయోగి గారిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్ గారికి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడం లో కీలక పాత్ర పోషించాం. తెలుగు దేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రెస్స్ లేకుండా పోయారు.

**అరాచకానికి ఎదురొడ్డాం...ప్యాలెస్ లు బద్దలుగొట్టాం..** 2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్ళ గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయం పై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్ల కే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం.










## సెవెంత్ డే అడ్వెంటిస్ట్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ సెర్మనీ వేడుకలు



**నూజివీడు,మార్చి 29 (వార్తాప్రభ) :** నూజివీడు సెవెంత్ డే అడ్వెంటిస్ట్ కళాశాలలో 2024 – 25వ విద్యా సంవత్సరంలో 12 వ తరగతి పూర్తిచేసిన హయ్యర్ సెకండరీ స్కూల్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ సెర్మనీని శుక్రవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో నూజివీడు తహసీల్దార్ బత్తి వెంకట సుబ్బ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుబ్బారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు రాబోయే కాలంలో జీవితంలో ఎలాంటి కోర్సులు ఎంచుకోవాలి త్వరగా జీవితములో ఎలా స్థిరపడాలన్న విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మెటాస్ సంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్యాం మోహన్ పెదపూడి, స్కూల్ ప్రిన్సిపాల్ తిరుపతి రావు పల్లికంటి, హెడ్ మాస్టర్ ప్రవీణ్ కుమార్ లింగాల మెటాస్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ పులిపాక మనోజ్ కుమార్, మెటాస్ ఫైనాన్స్ వైస్ ప్రెసిడెంట్ కే వెంకట రత్నం, మెటాస్ నర్సింగ్ కాలేజీ అకాడెమిక్స్ వైస్ ప్రెసిడెంట్ ఎం సత్యానందం, జి ఎం హెచ్ అడ్మినిస్ట్రేటర్ ప్రసంగి పెదపూడి తదితరులు పాల్గొన్నారు.

## మత స్వేచ్ఛ హక్కును ఎవరు హరించలేరు



**విస్సన్నపేట,మార్చి 29 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగం నందు పొందుపరిచిన ప్రాథమిక హక్కులలో మత స్వేచ్ఛ హక్కు కూడా ఒకటి కావడం సర్వత్రా తెలిసిందే. ఒక మతానికి సంబంధించి సంబంధిత మత పెద్దలు పరిసర ప్రాంత వాసులతో పాటు అధికారులు అనుమతులతో హిందూ క్రైస్తవ ముస్లిం ఏ మతానికి అయినా కూడా సంబంధించిన ఉత్సవాలను జరుపుకునేందుకు అవకాశం ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఒక మతస్థుడు రాజకీయ పార్టీని అడ్డుపెట్టుకొని వేరే మతానికి సంబంధించిన కార్యక్రమాలను అడ్డుకోవాలనుకోవడం విచారకరమని పలువురు అంటున్నారు.

## ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**విస్సన్నపేట,మార్చి 29 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలను భారీ ఎత్తున నిర్వహించారు. కొండ పర్వ నరసాపురం తాతకుంట్ల విస్సన్నపేట చంద్రుపట్ల తెల్లదేవరపల్లి పుట్రెల వేమిరెడ్డిపల్లి కలగర కొర్లమండ మారేమండ చంద్రుపట్ల ఎల్టి తదితర పంచాయతీల పరిధిలో టిడిపి జెండా ఆవిష్కరించి కేకు కట్ చేసి భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

## తెలుగు ప్రజల చరిత్రను తిరగరాసిన మహనీయుడు "ఎన్.టి.ఆర్"




**హనుమాన్ జంక్షన్,మార్చి 29 (వార్తాప్రభ) :** 43 ఏళ్ళ క్రితం తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి తెలుగు ప్రజల చరిత్రను సుసంపన్నం చేసిన మహనీయుడు, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.టి.ఆర్.అని టి.డి.పి. సీనియర్ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం గ్రామ కూడలిలోని ఎన్.టి.ఆర్. విగ్రహానికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న టి.డి.పి. నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అనే వినూత్న రాజకీయ సిద్ధాంతాన్ని ఆవిష్కరించి పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్నో అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిన ఆద్యుడు, పేదల దశను మార్చిన అరుదైన పాలకుడు ఎన్.టి.ఆర్ అని, ఆనాటి ఎన్.టి.ఆర్ పథకాలు నేటికీ యావత్ భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఇవే కాకుండా రు.2 లకు కిలో బియ్యం, పక్కా ఇళ్ళు, జనతా వస్త్రాల పంపిణీ, వృద్ధులకు పెన్షన్లు, సహకార సంఘాలను ప్రక్షాళన చేసి, పంచాయితీరాజ్ లో మండల వ్యవస్థ ద్వారా ప్రజలవద్దకు పాలన తీసువచ్చి, సింగిల్ విండో వ్యవస్థను ప్రారంభించి అభివృద్ధి చేశారన్నారు. అనంతరం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ఎన్.టి.ఆర్ సర్కిల్ దగ్గర అల్పాహారం, మిఠాయిలు అందజేశారు.

# ప్రవీణ్ పగడాల మృతి కేసు సిఐడికి అప్పగించాలి

- క్రైస్తవులకు ప్రభుత్వం అండగా నిలవాలి: కాకినాడ క్రిస్టియన్ జెఏసి
- 31న కాకినాడలో భారీ శాంతి ర్యాలీ

**కాకినాడ,మార్చి 29 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ సువార్తికుడు ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవలోకానికి తీరని లోటు అని,ఆయన మృతి కేసు సిఐడికి అప్పగించాలని కాకినాడ క్రిస్టియన్ జెఏసి ముక్తకంఠంతో డిమాండు చేసింది.శనివారం కాకినాడ ఆనందం భారతి గ్రౌండ్ వెనుక వెంకటరత్నాపురంలో గల సెంట్రల్ చర్చిలో కాకినాడ నగర క్రైస్తవ సంఘాల జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా పాస్టర్స్ జెఏసి నాయకులు బిషప్ జ్యోతి కుమార్ రెడ్డి, రెవ.డా.జోసెఫ్ బెన్ని, ఎఐసిసి కాకినాడ జిల్లా అధ్యక్షుడు బ్రదర్ రిక్సీగూటంలు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవ సంఘాలలో పలు అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు.క్రైస్తవులు శాంతికాముకులని,దేశం రాష్ట్రం,నాయకులు క్షేమం కోసం ప్రార్ధించి శాంతిని కోరుకునేవారమని అన్నారు.సౌమ్యుడు, మృదు స్వభావి అయిన ప్రవీణ్ పగడాల మృతి జీర్ణించుకోలేక పోతున్నామని బాధాతప్త స్వరంతో అన్నారు.ప్రవీణ్ ప్రగడల కుటుంబానికి ఆదరణ చేకూరాలని ప్రార్ధించారు. ఇటువంటి అనుమానాస్పద మరణాలు ఏ ఒక్క దైవజనులు గురికాకూడదని దీనికి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ప్రవీణ్ పగడాల మృతి కేసు సిఐడికి విచారణ జరిపించి పూర్తి సహాయ సహకార అందించి క్రైస్తవులకు అండగా నిలవాలని కోరారు.ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా సోమవారం కాకినాడ భానుగుడి సెంటర్ నుండి కలెక్టరు కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శాంతి ర్యాలీలో కాకినాడలో గల అన్ని సంఘాల దైవ సేవకులు, క్రైస్తవ సంఘం నాయకులు, క్రైస్తవ సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సలహా దారుడు,ఏపి పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ జోసెఫ్ బెన్నీ, ఎఐసిసి కాకినాడ జిల్లా అధ్యక్షుడు రిక్సీ గూటం,ఎఐసిసి జనరల్ సెక్రటరీ స్టీఫెన్ ఆనంద్, సిఐఎఫ్ అంతర్జాతీయ అధ్యక్షుడు బిషప్ వి.మూర్తిరాజు,సీరం ఐజాక్,మిస్సా విజయ్ కుమార్,ఎఐసిసి,ఆర్ ఫర్ జీసస్ కో– ఆర్డినేటర్ అంకిత్ రెడ్డి,ఎకె.శ్యామ్యూల్, ఎండి రాజు,డాక్టర్ ప్రభావతి, విలియమ్స్, కాకినాడ నగరంలో గల అన్ని సంఘాల పాస్టర్లు సుమారు రెండు వందల మంది పైగా పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు డా. గుండ్రా సతీష్ రెడ్డి ని కలిసిన "మయూరి" శ్యామ్

- వందేభారత్ రైలు గూడూరులో స్టాపింగ్ ఇవ్వమని వినతి..

**గూడూరు,మార్చి 29 (వార్తాప్రభ) :** డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్, భారత రక్షణ శాఖ సలహాదారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు డాక్టర్ గుండ్రా సతీష్ రెడ్డి ని శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మరియు సౌత్ సెంట్రల్ రైల్వే మాజీ డి.ఆర్.యు.సి సి మెంబెర్ మయూరి శ్యామ్ యాదవ్ కలసి శాలువా మరియు పులమా లతో సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా సికింద్రాబాద్ నుండి గూడూరు మీదుగా తిరుపతి కి పోయే వందేభారత్ రైలు గూడూరు లో స్టాపింగ్ అయ్యే విధంగా కృషి చేయగలరని సతీష్ రెడ్డి ని మయూరి శ్యామ్ యాదవ్



కోరడం జరిగింది. గూడూరు రైల్వే జంక్షన్ , గూడూ రుకు అతి సమీపంలో శ్రీహరికోట(షార్), శ్రీ సిటీ సెజ్, మేనకూరు సెజ్, మరియు ముఖ్యంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి తిరుపతికి సుదూర ప్రాంతాల నుండి గూడూరు రైల్వే స్టేషన్ చేరుకొని రోడ్డు మార్గం ద్వారా భక్తులు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. దానికి స్పందించిన గుండ్రా సతీష్ రెడ్డి వందే భారత్ రైలు గూడూరులో ఆగేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు . ఈ సందర్భంగా డాక్టర్ గుండ్రా సతీష్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు.

# రంజాన్ ఆధ్యాత్మిక శుద్ధి - సహనానికి ప్రతీతి : రషీదా బేగం షేక్ (కువైట్)

**మచిలీపట్నం,మార్చి 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లాకు చెందిన రషీదా బేగం షేక్ కువైట్ దేశంలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. మహిళలు శక్తివంతులు కావాలని, నిరాశ్రయులైన మహిళలకు అన్ని విధాల ఆదుకోవాలని ఒక సంకల్పంతో, పట్టుదలతో ఉమెన్స్ త్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్ను నెలకొల్పి మాతృభూమిలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. రంజాన్ మాసంను పురస్కరించుకొని రషీదా బేగం షేక్ రంజాన్ పండుగ విశిష్టతను గురించి కువైట్ నుంచి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాటల్లో...



**రంజాన్ అంటే ఏమిటీ?** రంజాన్ (రమదాన్) ముస్లింల పవిత్ర మాసం. ఇది ఇస్లామిక్ చంద్రమానం ప్రకారం తొమ్మిదవ నెల. "రంజాన్" అనే పదం అరబిక్ లోని 'రమదా' అనే మూల పదం నుండి ఉద్భవించింది. దీని అర్థం 'దాహం, వేడి' లేదా 'పాపాలను కాల్చివేసే పవిత్ర కాలం' అని ఉంటుంది. అంటే, మనలోని పాపాలను దూరం చేసి, మనసును పవిత్రతకు తీసుకెళ్లే నెల.

**రంజాన్ ఎందుకు వచ్చింది?** ఇస్లాం మతం ప్రకారం, రంజాన్ మాసంలోనే ఖురాన్ పవిత్ర గ్రంథం మానవాళికి అవతరించిందని నమ్మకం ఉంది. ఈ నెలను ముస్లింలు దైవభక్తితో, ఉపవాసం, ప్రార్థన, ధ్యానం, దానధర్మాలతో గడుపుతారు. దీన్ని అల్లాహ్ కి సమర్పణగా భావించి ఆధ్యాత్మికంగా ఎదగడం కోసం పాటిస్తారు.

**రంజాన్ మాసంలో ముఖ్యమైన ఆచారాలు:** 1. ఉపవాసం (సవ్మ్): ఉదయం సూర్యోదయానికి ముందు సహూర్ అనే ఆహారం తీసుకొని, సూర్యాస్తమయం వరకు నీళ్లు కూడా తీసుకోకుండా ఉపవాసంగా ఉంటారు. ఇది కేవలం ఆహార నియమం కాదు, దేహంతో పాటు మనస్సు, ఆలోచనల శుద్ధి కూడా చేస్తుంది. 2. ప్రత్యేక నమాజులు (తరావీహ్): ప్రతి రాత్రి ఖురాన్ తిలావత్ తో కూడిన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. 3. దానధర్మాలు: పేదవారికి ఫిత్రా జకాత్ (అనివార్య దానం) ఇవ్వడం ముస్లింల ధర్మంగా భావిస్తారు. 4. ఆత్మ పరిశుద్ధి: అసత్యం, అశ్రద్ధ, కోపం, స్వార్థం వంటి దోషాలను వదిలి, మానవత్వాన్ని, సహనాన్ని, ప్రేమను పెంపొందించేందుకు ఈ మాసం మార్గదర్శకంగా ఉంటుంది.

**రంజాన్ పండుగ రోజు - ఈద్ ఉల్ ఫిత్ర్:** రంజాన్ నెల పూర్తయ్యాక వచ్చే పండుగ 'ఈద్ ఉల్ ఫిత్ర్'. ఇది సమర్పణ, శ్రమ, ఆధ్యాత్మిక సాధనకి బహుమతి లాంటి పర్వదినం. ఉదయం ప్రత్యేక ఈద్ నమాజ్ నిర్వహిస్తారు. కుటుంబ సభ్యులు, మిత్రులతో ప్రత్యేక వంటకాలు, మిఠాయిలు పంచుకుంటారు. పేదవారికి దానాలు చేస్తారు %–% ఎందుకంటే వారు కూడా పండుగ ఆనందంలో భాగస్వాములు కావాలి.

**ముగింపు:** రంజాన్ అనేది కేవలం ముస్లింల పండుగ మాత్రమే కాదు, ఇది సహనం, మానవత, స్నేహం, సామాజిక సమరసతకి చిహ్నం. నిస్వార్థత, క్షమాశీలత, భక్తి వంటి విలువలను నేర్పించే దివ్యమైన కాలం.

# సీనియర్ జర్నలిస్టు మధుసూదన రావుకు ఉగాది పురస్కారం

**కాకినాడ, మార్చి 29 (వార్తాప్రభ) :** 60 వసంతాలు పైబడి పాత్రికేయ రంగంలో తన ప్రతిభను చాటుకుంటూ దేశ ప్రధానులు, రాష్ట్రపతులతో పాటు ఈ రాష్ట్ర ముఖ్య మంత్రులు, ఇతర ఉన్నతాధికారుల మన్ననలు పొందిన సీనియర్ జర్నలిస్టు మధుసూదనరావును విశ్వగురు ప్రపంచ రికార్డు వారు ఉగాది పురస్కారంతో సత్కరించారు. కాకినాడలో ఓ హెూటల్లో పిఠాపురంకు చెందిన విశ్వ విజినరీ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్వగురు వరల్డ్ రికార్డు సీఈవో డాక్టర్ సత్యవోలు రాంబాబు ఆధ్వర్యంలో మధుసూదన్ రావును ఘనంగా ఉగాది పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమర్ అలీషా మాట్లాడుతూ, భారతదేశ మూల స్తంభాలలో ఒకటైన జర్నలిజం ఉనికిని ఈ రాష్ట్రంలో కాపాడుతున్న ఎందరో మహానుభావులు ఉన్నారని అందులో తంగిశెట్టి మధుసూదన రావు ముందుంటారని కొనియాడారు.ఎన్నో దేశ రాష్ట్ర ఆంగ్ల పత్రికలలో పనిచేసిన అనుభవంతో గుర్తింపు పొంది ఈ దేశ రాష్ట్ర పాలకుల దృష్టిలో తనకంటూ ఓ గుర్తింపు పొందిన జర్నలిస్టు మధుసూదన్ రావు అని అన్నారు. సుమారు 60 సంవత్సరాలు పైబడి ఇది వృత్తిలో 80



సంవత్సరాలు దాటిన సరే ఇప్పటికీ కొనసాగుతూ తన వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తున్న మధుసూదనరావు జర్నలిస్టులు అందరికీ ఆదర్శప్రాయుడు అని కితాబునిచ్చారు. ఈ ఉగాది పురస్కారాల కార్యక్రమంలో రాష్ట్ర ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీర శంకర్, ప్రైమ్ టీవీ9 సీఈవో డాక్టర్ పైడికొండల కిషోర్ కుమార్,సుందరపల్లి గోపాలకృష్ణ,కేవీపీ సత్యనారాయణతో పాటు వివిధ రంగాల కళాకారులు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# గోవులను పూజించండి గోమాతను రక్షించండి: అల్లై వనం శ్రీనివాసరావు డిజి106 గవర్నర్

- గోవులకు రేడియం బెల్టులు

**కాకినాడ,మార్చి 29 (వార్తాప్రభ) :** పవిత్ర భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా గోమాతను భారతీయులు అనాది నుంచి ఆరాధ్య దేవత మానవ జాతికి ఆవు కన్నా ఉపకారం చేసే జంతువు మరొకటి లేదు అలాంటి గోమాతలకు లవ్ టు సర్వ్ ఫౌండర్ గణేష్ అలయన్స్ క్లబ్ రెయిన్బో క్లబ్ అధ్యక్షురాలు బాలా త్రిపుర సుందరి అధ్యక్షతన పట్టణ ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా ఉండేటటువంటి గోవులకు వాహనాల ద్వారా అనేక ప్రమాదాలకు గురై మృతి చెందడం జరుగుతుందిని, గోవులను రక్షించుకుందాం అనే ఉద్దేశంతోటి లవ్ టు సర్వ్ ఫౌండర్ గణేష్ సహకారంతోటి రేడియం బెల్టులు ఏర్పాటు చేసి ప్రతి గోవులకు వాటి మెడకు రేడియం స్టిక్కర్స్ అమర్చడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అలై డిస్టిక్ గవర్నర్ మనం





శ్రీనివాసరావు రీజన్ చైర్మన్ మన్యం దుర్గా సుభద్ర దుర్గా ప్రసాద్ మేము సైతం మీకోసం గణేష్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ కిరణ్ కుమార్ ప్రమీల దుర్గా ప్రసాద్ కుమారి తదితర మెంబర్లు పాల్గొని గోమాతను పూజిద్దాం గోమాతను రక్షిద్దాం అనే నినాదంతోటి ముందుకు సాగారు.ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నటువంటి లవ్ టు సర్వ్ సుందరిని ప్రత్యేకంగా గవర్నర్ అభినందించారు.

# నవభారత్ హై స్కూల్ నందు రంజాన్ వేస్ట్





**గన్నవరం,మార్చి 29 (వార్తాప్రభ) :** గన్నవరం మండలం, ముస్తాబాద్ గ్రామంలోని నవభారత్ హై స్కూల్ నందు రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జాకీర సుల్తానా మాట్లాడుతూ ముస్లింలు జరుపుకునే పండుగలలో రంజాన్ అతి ముఖ్యమైనదని, ఈ నెలలో ముస్లింలందరూ సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాస దీక్ష చేపడతారని, పేదవారు కూడా సంతోషంగా పండగ చేసుకోవడానికి దానధర్మాలు ఈ నెలలో ఎక్కువగా చేస్తారని, ముస్లింలు పాటించే ఐదు ముఖ్య సూత్రాలలో రంజాన్ నెలలో ఉపవాసం ఉండడం కూడా ఒకటని తెలియజేశారు. పండుగల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినీ విద్యార్థులకు తెలియచేయుట కొరకు అన్ని మతాల ముఖ్య పండుగలను పాఠశాలలో చేస్తున్నామని ఆమె తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో హాజరై ఈద్ ముబారక్ అంటూ ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులందరూ స్వీట్లు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్, షేక్ హసీనా, విజయలక్ష్మి జయ శ్రీ, సునీత, అశోక్ రాణి, షేక్ కౌసర్, ప్రశాంతి, రామభద్ర రాజు, రామరాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**విస్సన్నపేట,మార్చి 29 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామ పంచాయతీ పరిధిలో టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం భారీ ఎత్తున నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన తర్వాత ఇదే మొదటి ఆవిర్భావ దినోత్సవం కావడంతో టిడిపి అభిమానులు ఘనంగా సంబరాలు చేయడం జరిగింది

## లయన్స్ క్లబ్ 56వ వార్షికోత్సవ సేవా కార్యక్రమాలు




**అమలాపురం,మార్చి 29 (వార్తాప్రభ) :** అమలాపురం లయన్స్ క్లబ్ స్థాపించి 56 సంవత్సరాలు ముగిసిన సందర్భంగా అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ రవణం వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో లయన్స్ 316 B డిస్ట్రిక్ట్ గవర్నర్ లైన్ ఈశ్వర్ కుమార్ అధ్యక్షతన అమలాపురం పట్టణంలో గల కామాక్షి పీఠం, లూయిస్ అంధుల పాఠశాల నందు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవణం వేణు గోపాల రావు, లయన్స్ క్లబ్ ట్రెజరర్ పొత్తూరి వెంకటపతి రాజు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్ లయన్ అనిల్ కుమార్ జైన్, లయన్ పి ఎస్ శర్మ, రీజియన్ చైర్ పర్సన్ శ్రీనివాస్ రెడ్డి జోనల్ చైర్ పర్సన్ లయన్ మల్లికార్జున స్వామి, లయన్ సుధా గణపతి,లయన్ జంపన సుమన్ వర్మ ,లయన్ అరిగెల బలరామమూర్తి, లయన్ గుర్రం రామకృష్ణ, లయన్ పట్నాల వెంకట రమణ,లయన్ రాచకొండ దుర్గారావు, అమలాపురం లయన్స్ క్లబ్ సభ్యులు ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినికి మానవతా హనుమాన్ జంక్షన్ ద్వారా ఆర్థిక సహకారం

**హనుమాన్ జంక్షన్,మార్చి 29 (వార్తాప్రభ) :** తరిగొప్పల గ్రామానికి చెందిన భోగి నాలా సురేష్ కుమార్తె ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం పింగళి వెంకయ్య మెడికల్ కాలేజ్ మచిలీపట్నంలో చదువుతున్న విద్యార్థినికి ఇందిరానగర్ వాస్తవ్యుడు ఆచంట విజయ్ 7500 ఆర్థిక సహకారం మానవతా హనుమాన్ జంక్షన్ ద్వారా అందించారు.




# కోకో ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు యోచన: కలెక్టరు ఆర్ మహేష్

**అమలాపురం,మార్చి 29 (వార్తాప్రభ) :** జిల్లా వ్యాప్తంగా 2,400 ఎకరాలలో సాగవుతున్న కోకో పంట ఉత్పత్తులకు ఒకచోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు యోచన చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు ఆర్ మహేష్ కుమార్ తెలిపారు.కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి కో కో కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ తీరు పట్ల సరైన అవగాహన లేక గిట్టుబాటు ధరలు పొందలేకపోతున్నారనీ ఈ నేపథ్యంలో జిల్లా అంతటికి ఒకే చోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పి రైతులకు కాయ రూపంలోనే గిట్టు బాటు ధరలు కల్పించాలన్నారు. జిల్లా అంతటికి ఒకే చోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు శాస్త్రీయ విధానాలపై ప్రయోగాత్మకంగా అధ్యయనం చేయనున్నట్లు వెల్లడించారు. రైతులు నేరుగా కోకో కాయను నేరుగా ఈ ప్రాసెసింగ్ యూనిట్ కు తరలించి గుజ్జును విక్ర యించుకునే అవకాశం కల్పించే దిశగా కమిటీ చర్యలు చేపట్టాలని సూచించారు. యూనిట్ నెలకొల్పేందుకు వివిధ రకాల కో కో ప్రాసెసింగ్ యూనిట్లు సహకారం, ఉద్యాన విశ్వవిద్యాలయం సాంకేతిక సహకారం కోరాలని ఆదేశించారు. నేరుగా గుజ్జు నుండి అత్యంత నాణ్యత ప్రమాణాలతో ప్రాసెసింగ్ చేస్తూ గిట్టుబాటు ధరను పొందడానికి అవసరమైన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ అనుసరించాలని సూచించారు.కాయ నుండి గింజల వరకు ప్రాసెసింగ్ విధానాలపై రమ్య ఫుడ్స్ ప్రతినిధులు జిల్లా కమిటీ సభ్యులకు పూర్తి అవగాహన పెంపొందించారు. గుజ్జును ఏడు రోజులు పాటు బాక్సుల ద్వారా



ప్రాసెస్ చేసిన పిదప ఐదు రోజులు పాటు ఫెర్మెంటేషన్, సీజన్లను బట్టి సోలార్ డ్రయ్యరులు ద్వారా ఎండ పెట్టాలని తదుపరి గింజల నాణ్యతను అంచనా వేస్తూ గిట్టుబాటు ధరలకు విక్రయించేలా విధివిధానాలను రూపొందించాలన్నారు. ముఖ్యంగా పోస్టు ప్రాసెసింగ్ విధానాలపై శాస్త్రీయ సాంకేతిక విధానాలతో ప్రయోగాత్మకమైన అధ్యయనానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ, కృషి వల ప్రతినిధి అడ్డాల గోపాల కృష్ణ,రమ్య ఫుడ్స్ ప్రతినిధులు సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి అభ్యుదయ రైతు గుత్తుల సూర్య ప్రకాష్ ఉద్యాన అధికారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా!!

- "ఆర్జీవన్"లో సమిష్టి కృషితో టార్గెట్ రీచ్
- ప్రతి కార్మికుడు అంకితభావంతో పని చేయాలి
- సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 29 (వార్తాప్రభ ప్రతినిధి)**"ఆర్జీవన్"లో సమిష్టి కృషితో టార్గెట్ రీచ్ కావడం పట్ల సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు జియం కార్యాలయం నుండి శనివారం ప్రకటనలో బొగ్గు రవాణా వివరాలను వెల్లడించారు. జీడికే వన్ సి.ఎస్.పి.లో శుక్రవారం ఆరు రేకుల ద్వారా 24,068 టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు తెలిపారు. మార్చి నెల రవాణా లక్ష్యం 4,74,300 టన్నులకుగాను 28వ తేదీ వరకే 4,81, 850 టన్నుల బొగ్గు రవాణా చేసి రికార్డ్ సాధించినట్లు వివరాలను పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు అంకితభావంతో పని చేయాలి అని సూచనలు చేశారు.

# రెడ్డి శెట్టి మహేష్ కుమార్తె జన్మదిన సందర్భంగా ఓల్డ్ ఏజ్ హోమ్ లో అన్నదాన కార్యక్రమం.



**జవహర్ నగర్, మార్చి,29:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రెడ్డిశెట్టి మహేష్ కుమార్తె రెడ్డిశెట్టిసోనాలి జన్మదిన సందర్భంగా ఆదర్శ ఓల్డ్ ఏజ్ హోమ్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, హాజరయ్యారు. కేక్ కట్ చేయించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోటశ్రీనాథ్, నయీమ్, సింగన్నబాలరాజు, పూజారిరాజు, గట్టుశ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సహచర టీచర్ కుటుంబానికి ఆర్థిక సహాయం!!

- మృతులు బాలసాని సత్యనారాయణ ఫ్యామిలీకి పదివేలు అందజేత
- ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన సార్ విద్యా సేవలు వెలకట్టలేనివి
- సార్ ఆశయాలను కొనసాగిస్తాం, నెరవేరుస్తాం
- ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నూరి లక్ష్మణ్



**పెద్దపల్లి/ రామగుండం: మార్చి 29 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన సార్(బాలసాని సత్యనారాయణ) విద్యా సేవలు వెలకట్టలేనివి అని ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నూరి లక్ష్మణ్ అన్నారు. పది రోజుల క్రితం అనారోగ్య కారణంతో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ మృతి చెందిన నేపథ్యంలో సహచర ఉపాధ్యాయులందరూ కలిసి జమ చేసిన పదివేల రూపాయలను శనివారం మృతుని భార్య భాగ్యలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... సార్ ఆశయాలను కొనసాగిస్తాం, నెరవేరుస్తాం అని తెలిపారు. కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని భరోసాని ఇచ్చారు. ప్రైవేటు టీచర్లు మరణించినట్లయితే 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా, పిల్లలకు ఉచిత విద్య, డిపెండెంట్ కు పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నందు, నారాయణ రావు, రమేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలుగుదేశం పార్టీ నలభై మూడవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు, జవహర్ నగర్, మార్చి,29:(వార్తా ప్రభ)

# ఖేలో ఇండియాలో నవీన నయా రికార్డ్స్!!

- జాతీయ "ఉషు" క్రీడలో మెరిసిన షైనీ
- మహిళల తైజిక్వాన్, తైజిజియన్ విభాగంలో మెడల్స్
- బిలాస్‌పూర్ గడ్డపై ఎగిరిన రామగుండం కీర్తి
- నేషనల్ ఛాంపియన్ నవీణకు ఘనస్వాగతం






**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 29 (వార్తాప్రభ ప్రతినిధి)** ఖేలో ఇండియాలో నవీన నయా రికార్డ్స్ చూసి క్రీడా ప్రపంచం, ప్రజా ప్రతినిధులు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, రామగుండం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిఐ సురేష్, తదితరులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మార్చి 20 నుండి 27వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, బిలాస్‌పూర్ పట్టణంలో నిర్వహించిన చైనా ప్రాచీన యుద్ధకళ ఉషు (కుంగ్ ఫూ) జాతీయస్థాయి ఖేలో ఇండియా ఫెడరేషన్ కప్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకొని మెడల్స్ పొందిన నవీనకు శనివారం రామగుండం రైల్వే స్టేషనులో 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్, సీనియర్ కరాటే మాస్టర్లు తగరపు శంకర్, శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు సతీష్, సింగ్, భావన, నరేష్, రాము, లక్ష్మణ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....మహిళల తైజిక్వాన్, తైజిజియన్ విభాగంలో మెడల్స్ పొందిన షైనీ పేరుకు తగ్గట్టుగానే మెరవడం హర్షణీయమని కొనియాడారు. బిలాస్‌పూర్ గడ్డపై రామగుండం కీర్తిని ఎగురవేసిన నవీన అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టతను మరింత ఇనుమడింప చేయాలి అని ఆశీర్వదించారు. శక్తివంతమైన పంచ్‌లతో పోటీదారులను మట్టి కరిపించిన నవీన ప్రతిభ అమోఘమని ప్రశంసించారు. సీనియర్ కరాటే మాస్టర్ సురేష్ సుపుత్రిక నవీణకు చాలా ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్నది అని అభినందించారు.

# కరాటే విజేతలకు బహుమతులు అందజేసిన ప్రముఖులు

**శేరిలింగంపల్లి,మార్చి 29 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి లోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్" పోటీల ముగింపు కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ పలువురు ప్రముఖులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కరాటేలో గెలుపొందిన వారికీ మెడల్స్, అవార్డులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ తెలంగాణ కరాటే అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మల్కాజిగిరి :మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి..బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తెలుగుదేశం జెండాలు కట్టి కేకులు కోసి పంచి పెట్టారు. మల్కాజిగిరి కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొగాకు జైరామ్ చందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొగాకు జైరామ్ చందర్ పిలుపునిచ్చారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నియోజకవర్గం గౌతమ్ నగర్ 141 డివిజన్‌లో చింతల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొగాకు జైరామ్ చందర్ పాల్గొని, తెలుగు దేశం పార్టీ జెండాను ఎగురవేసి కేకు కట్ చేశారు. అనంతరం పొగాకు జైరామ్ చందర్ మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి స్థాపించారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ముందుకు తీసుకు వెళుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 141 డివిజన్ అధ్యక్షులు పితాని సత్యనారాయణ, ప్రణయ్ చంద్ర, సీఎండీసీ నేషనల్ ప్రెసిడెంట్ రామ్ మోహన్, బత్తిని నరసింహ, రూపేష్, అవినాష్ రెడ్డి, అవినాష్ గౌడ్, పరమేశ్, మౌలాలీ, అన్వేష్, అనూషా, రాధికా, మేఘనా, వెంకటరమణ, బాలరాజ్ యాదవ్, అంజిరెడ్డి, డా. కృష్ణ, జీలా రాములు, రామనయ్య, బొమ్మ భాను, సాయి కిరణ్ రెడ్డి, రమేష్, వర్షిత్, సాయి కిరణ్, సుదర్శన్ గౌడ్, సత్యనారాయణ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక...



**కుత్బుల్లాపూర్ మార్చి 29 (వార్తాప్రభ)** : గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ కు చెందిన జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నూతన అధ్యక్షులు ఎస్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ కుమారి పండిటి, జాయింట్ సెక్రటరీ రాములు, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు అశోక్ ఎర్రోళ్ల తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ సన్నాహక సమావేశం

**కుత్బుల్లాపూర్ మార్చి 29 (వార్తాప్రభ)** : ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ (జీడిమెట్ల)అధ్యక్షులు బేకు శ్రీనివాస్,131 డివిజన్ (కుత్బుల్లాపూర్) అధ్యక్షులు ఎండీ జాకీర్ ఆదవార్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం శనివారం టి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా!! అవిజె జేమ్స్ ,బండి శ్రీనివాస్ గౌడ్,బాలప్ప,గడ్డం రాజేందర్ రెడ్డి ,రాధా కృష్ణ ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ ,లక్ష్మి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# శిల్పారామం లో ఉగాది వసంతోత్సవాలు



**శేరిలింగంపల్లి,మార్చి 29 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో నాలుగు రోజుల ఉగాది వసంతోత్సవాలు ప్రారంభమయ్యాయి.మోతలి పద్మప్రియ బృందం ఉగాది పండుగ పురస్కరించుకొని,రుతువులు, రాశులు,కోకిల రాగాలు,వసంతం కు సంబంధించిన పాటలు ఆలపించారు.వీరికి వల్లీదేవసేన,కళ్యాణి,ఫణిశ్రీ,విజయలక్ష్మి గాత్ర సహకారం అందించారు.వెంకట శాస్త్రీ కీబోర్డ్ మరియు శ్రీనివాస్ తబలా పై సహకరించారు.తరువాత ప్రసన్న మోహన్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో భాగంగా శనివారం పుష్పాంజలి,పలుకే బంగారమాయెనా,వర్ణం, నటనమాడినారు,ఆనంద తాండవం,చారుకేశి కీర్తన,ఇట్టి ముద్దులాడి,దేవి స్తుతి,షియావ్ స్తుతి అంశాలను హాసిని, గాయత్రీ,తరుణీ,శ్రీవల్లి,గౌరీ, ప్రణవి,ఆశ్రిత,హాన్విత,వైశాలి, రూపశ్రీ, సంజన,శ్రీప్రియ మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.కిరణ్మయి,కూచిపూడి నాట్య గురువులు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.ఉగాది పండుగ పురస్కరించుకొని సంపాదకులు, జ్యోతిష్యులు.ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగాధిపతి ఆచార్య సాగి కమలాకర శర్మ చే పంచాంగ పఠనం మరియు అపర్ణ ధూళిపాళ్ల శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగాయి.

వార్తా ప్రభ
హైదరాబాద్

# ప్రభుత్వ పథకాల ఇంటింటి సర్వే!!

**రిపోర్ట్స్ తయారుచేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆరవ రోజు వివరాలు నమోదు**





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 29 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ పథకాల ఇంటింటి వివరాల సర్వే చేపట్టారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్ 2, యూనిట్ 3 ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు. ఈ మేరకు శనివారం గోదావరిఖని విటల్ నగర్ ఏరియాలోని సుమారు 50 ఇండ్లలో సర్వే చేపట్టి వివిధ వివరాలను నమోదు చేసినట్లు తద్వారా రిపోర్ట్స్ తయారు చేసినట్లు వివరాలను వెల్లడించారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ నరేష్. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు వారం రోజుల సందర్భంగా ఆరవ రోజు ప్రభుత్వ పథకాల వినియోగంపై ఇంటింటి సర్వే చేపట్టినట్లు తెలిపారు. సమాచార వ్యవస్థ ద్వారా సమాజంలో సమూలమైన మార్పులను తీసుకురావచ్చు అని అన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,**





**జవహర్ నగర్, మార్చి,29:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ మసీదులో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎండి పాషా మియా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ , జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య గారితో కలిసి హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఇద్రిస్ అలీ, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే. రాజు యాదవ్ , హైమద్, ఉమర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి.... నిరుపేదల పాలిటి పెన్నిధి...




**కుత్బుల్లాపూర్ మార్చి 29 (వార్తాప్రభ)** : చింతల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన దాదాపు 139 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు 47 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్య సమస్యతో ఆసుపత్రుల పాలై ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మక్సుద్ అలీ, గుబ్బల లక్ష్మీనారాయణ, శేఖర్ రావు, గౌస్, బస్వరాజు, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, కిషోర్ చారి, ప్రభాకర్ గుప్తా, మహమ్మద్, అజం, ఓంకార్ రెడ్డి, నదీమ్ రాయ్, బొంబాయి శ్రీను, ఈశ్వర్ గౌడ్, ప్రకాష్ లింగాయత్, తోకల నగేష్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, విజయ్ హరీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బాబు ఫోకస్ అదేనట... సూపర్ సిక్స్ కూడా ?

ఏపీ సీఎం చంద్రబాబు అంటే ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంది. అదే ఆయన డెవలపమెంట్ కి అంబాసిడర్. ఆయన అభివృద్ధి కాముకుడు. ఆయన 45 ఏళ్ళ వయసులో సీఎం అయ్యారు. ఆనాటి నుంచి ఆయన పంతం పట్టుదల అంతా టోటల్ చేంజ్ చేయాలని వ్యవస్థలో మార్పు తీసుకుని రావాలని. సంస్కరణలను అమలు చేసి అయినా ఓల్డ్ ట్రెండ్ నుంచి రాష్ట్రాన్ని ముందుకు తేవాలని.ఆ విషయంలో ఆయన 1995 నుంచి 2004 వరకూ అదే విధంగా వ్యవహరించారు. కాదేదీ ఉచితం అన్నది కూడా అప్పట్లో బాబు ఫిలాసఫీ. చేపలు పట్టడం నేర్పాలి కానీ జనాలకు రోజూ తెచ్చి ఆకలి తీర్చడం కాదు అన్నదే విధానం. అయితే జనాలలో ఉన్న పథకాల మీద ఆసక్తిని ప్రత్యర్థి పార్టీలు ఎప్పటికపుడు సొమ్ము చేసుకోవడంతో రాజకీయంగా ఇబ్బందిపడుతున్నామని గ్రహించే బాబు గేర్ మార్చారు.అలా ఆయన 2009లో ఆల్ ఫ్రీ అన్న నినాదం అందుకున్నారు అప్పటి రాజకీయ సమీకరణలు బట్టి అధికారం దక్కకపోయినా 90కి పైగా సీట్లు ఉమ్మడి ఏపీలో లభించాయి. ఇక విభజన ఏపీలో చూస్తే 2014లో పెద్ద ఎత్తున ఉచిత హామీలు ఇచ్చారు. ఆ విధంగా జనాలను కన్విన్స్ చేసి మరీ అధికారం అందుకున్నారు.అయితే ఈ టెర్మ్ లో బాబు ఉచిత హామీలలో వీలైనవి చేశారు. కానీ ఆయనకు 2019 ఎన్నికలు మాత్రం చేదు ఫలితాలు ఇచ్చాయి. ఇక 2024లో ఆయన సూపర్ సిక్స్ అని ముందుకు వచ్చారు. అయితే ఈసారి కూడా బాబు ఫోకస్ అమరావతి రాజధాని పరిపూర్తి మీద అలాగే పోలవరం ప్రాజెక్ట్ ని జాతికి అంకితం చేయడం మీద ఉంది అని అంటున్నారు.ఈ రెండు బాబు డ్రీమ్ ప్రాజెక్టులుగా మారిపోయాయి. వీటిని కనుక పూర్తి చేస్తే తాను చరిత్రలో నిలుస్తాను అన్నది బాబుకు ఉంది. అంతే కాదు ఏపీ కూడా శాశ్వతంగా అభివృద్ధి విషయంలో పరుగులు పెడుతుందని ఏపీకి ఎదురు ఉండదని బాబు విశ్వాసం. అపుడు ఏపీలో పేదలు కూడా ఉండరని అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయన్నదే ఆయన ఆలోచన.నిజానికి బాబు ఆలోచనలు కరెక్ట్. కానీ ఏపీలో చూస్తే సూపర్ సిక్స్ మీద రూరల్ సెక్టార్ జనాలు కోటి ఆశలు పెట్టుకున్నారు. వారికి కావాల్సింది చేతిలో నగదు పడడం. జగన్ వారికి అలా అలవాటు చేశారు. ఏపీలో తరచూ పండుగలు వస్తాయి. ప్రతీ పండుగ ముందు నగదు చేతిలో ఆడితే తమకు తిరుగు ఉండదని వారి భావన.అయితే అభివృద్ధి చేయడానికి ఎంతో సమయం పడుతుంది. అలాగే వాటి ఫలితాలు కూడా వెంటనే రావు. ఈ రోజున హైదరాబాద్ ఎంతో మందికి ఆశ్రయం ఇస్తోంది అంటే ఆనాటి నుంచి చేసుకుంటూ వచ్చిన అభివృద్ధి. మరి ఏదో నాటికి ఏపీ కూడా ఆ విధంగా మారాలన్నది బాబు ఆలోచన.అయితే రాజకీయ అనివార్యతల వల్లనే ఆయన కూడా ఉచితాల విషయంలో కాస్తా తగ్గుతున్నారు అని అంటున్నారు. అనుత్పాదక రంగాల మీద అప్పులు తెచ్చి ఎంత పెట్టినా అది ఏపీకి వడ్డీలనే మిగులుస్తుంది .

## సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు,నగర ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ మర్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సెంట్రల్ నియోజకవర్గ ప్రజలందరికీ వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి నూతన సంవత్సరాది అయిన ఉగాది పూర్తిగా ప్రకృతితో మమేకమై జరుపుకునే పండుగ అని, షడ్రుచుల సమాహారమైన ఉగాది పచ్చడి ఇందుకు నిదర్శనమని మల్లాది విష్ణు అన్నారు. మనిషి జీవితంలోని కష్ట సుఖాలు, మంచి చెడులు వంటి జీవిత సారాన్ని తాత్వికంగా గుర్తుచేసుకునే గొప్ప సాంప్రదాయానికి చిహ్నంగా ఉగాది పచ్చడిని సేవిస్తారని పేర్కొన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరం తెలుగువారి జీవితాల్లో ఎనలేని ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని కాంక్షించారు. వానలు సకాలంలో కురిసి.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. పాడి పంటలతో రైతులు, సకల వృత్తులూ పరిఢవిల్లాలని.. కార్మికులు, నిరుపేదలు, సామాన్యులు సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ నూతన వసంతంలో సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు మెండుగా అందాలని.. అందరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని అభిలషించారు.

## పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో 48వ డివిజన్ లో తెలుగుదేశం వ్యవస్థాపక దినోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎస్ బేగ్

**విజయవాడ పశ్చిమ మార్చి 29:(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని తెలుగుదేశం నాయకులు ఎంఎస్ బేగ్ అన్నారు. శనివారం చిట్టినగర్ సెంటర్లో 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో తెలుగుదేశం 43వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పతాకాన్ని ఎగురవేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో పేరాబత్తుల రమణ మాట్లాడుతూ పేద ప్రజలకు అండదండగా తెలుగుదేశం జెండా నిలబడిందని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, కిలో రెండు రూపాయల బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు వంటి అనేక సంస్కరణలు అమలుచేశారని కొనియాడారు. అన్న ఎన్టీఆర్ బాటలో సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నారని చెప్పారు. పింఛన్లను ఒకేసారి మూడు నుంచి నాలుగు వేల రూపాయలకు పెంచారని, ఉచిత వంటగ్యాస్ పథకాన్ని అమలు



చేస్తున్నారని, త్వరలోనే తల్లికి వందనం ,సూపర్ సిక్స్ పథకాల అమలుకు చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. పశ్చిమ నియోజకవర్గంలో బుద్ధ వెంకన్న, ఎమ్మెస్ బేగ్, నాగుల్ మీరా సారథ్యంలో తాము పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామ ని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు పిళ్ళా బంగారయ్య, నాగూర్, అక్బర్ ,పిళ్ళా వెంకన్న ,ఎస్కే సుభాని, ఎం. రామకృష్ణ , ఉప్పాడి రాము, రాయన రాజా, నేర్జి పోలయ్య, బెవర జోగేష్ ,ఎస్కే నూర్మి ,తెలుగుదేశం మహిళా నాయకురాళ్ళు పేరాబత్తుల రాజేశ్వరి, ఈది పార్వతి, దాసరి నాగమణి, ఇలిపిళ్ళ లక్ష్మి ,రాయన వాణి, పులి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి



**విజయవాడ పశ్చిమ మార్చి 29: (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు అన్నారు. శనివారం 44వ డివిజన్లోని చెరువు సెంటర్, నాలుగు స్తంభాల సెంటర్లో తెలుగుదేశం 44 డివిజన్ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగింది అన్నారు. దివంగత ఎన్టీఆర్ ఆశయాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని చెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, పశ్చిమ శాసనసభ్యులు వై సుజనా చౌదరి నాయకత్వంలో తాము డివిజన్ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపన నుండి ఉన్న సీనియర్ నాయకులు టైలర్ వెంకన్న, గుంజ ఏడుకొండలు లను శాలువా ,పూలమాలలతో సత్కరించి పూలమాల వేసి సత్కరించి జెండా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరపు దుర్గారావు, సత్యనారాయణ సింగ్,బడుగు గణేష్, కామా దేవరాజు, మంటి కోటేశ్వరరావు, లేళ్లపూడి పాల్, వెనుతిరుమిల్లి శ్రీను,హరికృష్ణ, సంభన బాబురావు,గల్లా భగవాన్ దాస్, అడపాక రామారావు, గుంజ యేసురాజు,పిల్లమూరి శ్రీనివాసరావు,ఎస్ కే బాజీ,శంకర్ శాస్త్రి,చాగంటి సుధాకర్,కట్ట సాంబయ్య, గుంజ గుర్రాజు, ఎస్ కే బాజీ, 44 డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బుద్ధ వెంకన్న ఆఫీసులో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

### కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న,టీడీపీ కార్యకర్తలు..



**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2019లో టిడిపి ఓటమి పాలైన తర్వాత ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. శనివారం ఉదయం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బుద్దా వెంకన్న తెదేపా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43 వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూచంద్రబాబు కుటుంబం రాష్ట్ర ప్రజల కోసం అనేక త్యాగాలు చేశారని దానికి ప్రతిఫలంగానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ పార్టీ కాదు.. జాతీయ పార్టీ అని గర్వంగా చెప్పుకునే స్థాయిలో తెదేపా రాష్ట్ర అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందన్నారు.టిడిపి మద్దతుతో అనేక పార్టీలు ఢిల్లీలో పాలన కొనసాగించాయని గుర్తు చేశారు.చంద్రబాబుకు ప్రపంచవ్యాప్తంగా ఇమేజ్ ఉందని2082కి తెలుగుదేశం పార్టీ పుట్టి వందేళ్లు పూర్తి చేసుకుంటుంది..వందేళ్ల పండుగను నారా దేవాన్స్ నాయకత్వంలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాడని బుద్దా జోష్యం చెప్పారు.పార్టీని నడపడానికి చరిష్మా ఉండాలి.. అది నారా వారి కుటుంబానికి ఉందని ఆయన అన్నారు.

## తెలుగు ప్రజలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెలుగుదేశం పార్టీ తోనే.....

### తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లాహ్



**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ గణపతి రావు రోడ్డు లోని కిద్మత్ ఘర్ ( మొహమ్మద్ ఫతావుల్లా కార్యాలయం) వద్ద తెలుగుదేశం పార్టీ 43 వ, ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లాహ్ తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం అనే నినాదంతో తెలుగు ప్రజల గుండెచప్పుడు తో అన్న నందమూరి తారక రామారావు నేతృత్వంలో మొదలైన తెలుగుదేశం పార్టీ ఈరోజు జాతీయస్థాయిలో తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన పార్టీ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతరాష్ట్రంలో అణగారిన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు అధికారంలో పెద్దపీట వేయడం జరిగిందనిఅలాగే రెండు రూపాయలకు కిలో బియ్యం మహిళలకు ఆస్తి హక్కు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఇటువంటి అనేక ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేపట్టడం జరిగిందన్నారు.అలాగే నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరిగెత్తించిన నాయకుడు చంద్రబాబు నాయుడనిఅలాగే ఇప్పుడు నారా లోకేష్ కూడా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ వేల కిలోమీటర్ల యువ గళం పాదయాత్రను చేపట్టి తెలుగుదేశం శ్రేణుల్లో ధైర్యాన్ని నింపి పార్టీను మరల అధికారాల్లోకి తీసుకుని వచ్చిన నాయకుడు నారా లోకేష్ అన్నారు .పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాద్ (చిన్ని) సూచన మేరకు ద్విచక్ర వాహన ర్యాలీగా బయలుదేరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకొని నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ వ్యవస్థాపక దినోత్సవం లో పాల్గొనడం జరిగిందని ఫతావుల్లాహ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ అధ్యక్షుడు జాహీద్, అన్సార్, ఇమ్రాన్, శంకర్, అలీ, మధు, ఫిరోజ్,అమానుల్లా, వడ్డాది రవీంద్ర, గౌస్, అబ్దుల్ బారి,చంద్రశేఖర్, జాఫర్,బాబు, జబివుల్లాహ్, అఖిల్ పాషా, రంజాని, కె మల్లేశ్వరి, వై పద్మ, షేక్ ముంతాజ్, నాగమణి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులు శాంతియుత ర్యాలీ లో పాల్గొనాలని పిలుపునిచ్చిన క్రైస్తవ సంఘాలు



**మచిలిపట్నం మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం శనివారం సెయింట్ ఆంధ్రేయ చర్చిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్ పగడాల మృతి పై పూర్తి విచారణ జరపాలని ప్రభుత్వం ను కోరిన మచిలీపట్నం క్రైస్తవ సంఘాలు . ఈ సమావేశం లో సెయింట్ ఆంధ్రేయ దేవాలయం చర్చి ఫాదర్ జాస్పర్ పాల్గొన్నారు. పగడాల మృతి కు సంతాపం తెలియజేస్తూ కాసేపు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కోర్ట్ సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో క్రైస్తవ సోదరులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రైస్తవ సోదరులు ప్రపంచ శాంతిని కోరుకుంటారని, భారతదేశం లో ఉన్న క్రైస్తవులు విశ్వవ్యాప్తంగా శాంతిని ప్రచారం చేసిన ఏసుక్రీస్తు సువార్తను ప్రకటించే బోధకులమని అన్నారు. క్రైస్తవులపై దాడులను ఆయన ఖండించారు. పగడాల ప్రవీణ్ కుమార్ మృతి పై క్రైస్తవుల అనుమానాలను నివృత్తం చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బెరాకా మినిస్ట్రీస్ కిరణ్ పాల్, క్రైస్తవ సంఘాల కాపరులు తదితరులు పాల్గొన్నారు

## అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీ

### టిడిపి మండల అధ్యక్షులు రామినేని రాజా



**ఇబ్రహీంపట్నం మార్చి 29(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని జూపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి గ్రామ అధ్యక్షుడు అవిటి రాజేశ్వర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రామినేని రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిందని, పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తూ ముందుకు వెళ్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నగారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమ అభివృద్ధి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నేతలు గౌరినేని పిచ్చేశ్వరరావు, బొంత గంగరాజు, పశ్చిగొల్ల ఇజ్రాయిల్ రాజు, కొల్లిమర్ల నరసింహస్వామి, గుంటుపల్లి దుర్గాప్రసాద్, కాకి నాగరాజు, ఆరుద్ర శ్రీనివాసరావు, అజ్మీర శీను, దోప్పలపూడి మురళీకృష్ణ, కన్నా రాజు, భూక్య తిరుపతిరావు, కోర్ర గోపి తదితరులు పాల్గొన్నారు.

## 47 వ,డివిజనులో ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగోడి ఆత్మ గౌరవం నినాదంతో పురుడు పోసుకొన్న తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47 వ,డివిజనులో శనివారం ఘనంగా నిర్వహించారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు మానస పుత్రిక తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 47 డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ చేయడం జరిగింది. తొలుత దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూల పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పోతినేడి లోకేష్, టిడిపి నాయకులు కట్టా సాంబయ్య, మురికిపూడి కోటేశ్వరరావు, దానబోయిన శ్రీనివాసరావు, లక్కోజి మోహన్ రావు, పైలా నర్సింహారావు, వాంద్రాసి బంగార్రాజు, దేవిన శీను, ఆనంద్, గణేష్, దుర్గారావు, నాగరాజు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 42వ డివిజన్ లో ఘనంగా తెదేపా ఆవిర్భావ వేడుకలు



**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 42 వ,డివిజను తెదేపా అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్యకర్తలు డివిజన్ వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏదుపాటి రామయ్య మైనార్టీ నాయకుడు రెహమాన్ పశ్చిమ నియోజకవర్గం టిఎన్టియుసి అధ్యక్షుడు ఇరపాని హనుమంతరావు సత్యనారాయణ , రైతు బజార్ అధ్యక్షులు కేసన రమేష్,, వెంకట్రావు, శ్రీనివాస్ రెడ్డి వెంకట్ మహేష్ ,వెంకీ ,ప్రకాష్, కోటి ,శ్యామ్, సీనియర్ నాయకులు దివాకర్ డివిజన్ సీనియర్ నాయకురాలు ఎడవల్లి సంధ్య చౌదరి, మొవ్వ విజయ, సంధ్య, మల్లీశ్వరి, బిందు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 47 వ,డివిజనులో మక్కెన భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పార్లమెంట్ సభ్యుల కేశినేని శివనాద్( చిన్ని ) ఆదేశాల మేరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్లో కేఎల్ రావు నగర్ చిన్న చర్చి వద్ద తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.47 వ డివిజన్ తెదేపా ప్రధాన కార్యదర్శి మక్కెన భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. స్వీట్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు. డివిజన్ సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు ధారా సైదులు . డివిజన్ టి ఎన్ టి సి నాయకులు మల్లెపురాజు, డివిజన్ బీసీ నాయకులు కానూళ్ల చంద్రశేఖర్, కంబాల దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## భవానిపురం శివాలయం సెంటర్లో తెదేపా ఆవిర్భావ వేడుకలు



**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానిపురం శివాలయం సెంటర్లో శనివారం తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.42 వ డివిజన్ శివాలయం సెంటర్లో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ వేడుకలు లో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శివాజీ, ప్రధాన కార్యదర్శి సతీష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెలకుర్తి వెంకటరావు, సంధిరెడ్డి నాగేశ్వరరావు, కేసన రమేష్, కోనపురెడ్డి నాగభూషణం, శేఖర్ , బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఉడతా వారి ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ సంబరాలు



**చేజర్ల మార్చి 29 (వార్తాప్రభ)** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేజర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ గొల్లపల్లి గ్రామ సీనియర్ నాయకుడు ఉడతా హజరతయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలపడానికి సామాన్యుడు చేతికి పాలన అధికారం ఇవ్వడానికి నిరుపేదలు ఆనందంగా జీవించడానికి స్థాపించిన పార్టీయే తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు యువ నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కొండంత అండ 'టీడీపీ'

● అనకాపల్లిలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ● ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర
● ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి

**మచిలీపట్నం మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద ప్రజలకు కొండంత అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. 43 సంవత్సరాల క్రితం చిన్న వేదికలో ఏర్పాటు చేసిన పార్టీ నేడు మహా ప్రభంజనంలా మారి, తెలుగువారి కీర్తి పతాకగా నిలిచిందన్నారు. నాది మానవత్వం అని ప్రకటించిన చరిత్ర ఎన్టీఆర్ సొంతం అని అన్నారు. కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదని, కోటి సభ్యత్వాలతో రికార్డు సృష్టించామన్నారు. తెలుగుదేశం పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు ఎన్నో కుట్రలు చేసినా చంద్రబాబు పోరాడి పార్టీని నిలబెట్టారన్నారు. విభజనతో రాష్ట్రం నష్టపోయినా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. పెన్షన్ మొత్తాన్ని 4000 ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని అన్నారు. ఇళ్ళ స్థలాల పేరుతో జగన్ దోచుకుంటే మనం అభివృద్ధి చేస్తున్నామని, భూ భక్షణ చట్టంతో ప్రజల భూముల్ని దోచుకోవడానికి జగన్ కుట్రలు చేస్తే కూటమి ప్రభుత్వం రద్దు చేసి ప్రజల ఆస్తుల్ని కాపాడిందన్నారు. పేదరికం లేని రాష్ట్రం లక్ష్యంగా పీ4 విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలివ్వని ప్రతిపక్ష హోదా ఇవ్వాలని జగన్ పోరాడుతున్నాడని విమర్శించారు. స్కాంలు బయటకు వస్తాయనే భయంతో అసెంబ్లీకి రాకుండా పారిపోయారన్నారు. నిన్నటి వరకు వైసీపీలో ఉన్న విజయ సాయి రెడ్డి మొత్తం స్కాం బయట పెట్టాడని, టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పార్లమెంట్ సాక్షిగా జగన్ దోపిడీని వివరించారన్నారు. తప్పు చేసి నేడు తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారని, నాడు బూతులు



మాట్లాడి.. నేడు వణుకుతున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుండి కూడా ఒక పారిశ్రామిక వేత్తను తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి దేవస్థానం హుండి లెక్కింపు



**మచిలీపట్నం మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం పరాసుపేట శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి దేవస్థానం లో శనివారం హుండీని లెక్కించారు. మూడు నెలల 20 రోజులు హుండీ ఆదాయం 1,85,707 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టీ వీ వీ మోహన్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ హుండీ లెక్కింపునకు డివిజనల్ దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావు సూపర్వైజర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి తొలి పండుగ ఉగాది శుభాకాంక్షలు

**- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**



**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను తెలియస్తూ మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం నాడు బ్రాహ్మణ వీధిలోని, తన కార్యాలయంలో ఓ ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల తొలి పండుగ ఉగాది అని, ఉగాది పండుగ ప్రకృతి పండుగని, జీవితం సకల అనుభూతుల మిశ్రమని అదే ఉగాది పచ్చడి తెలియజెప్పే నిజమని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, అష్టశ్వర్యాలు భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ రాష్ట్ర ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి మార్చి 29 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వేదాలను తస్కరించిన సోమకుడిని మత్స్యవతారంలో విష్ణువు సంహరించి, వేదాలను బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా ఉగాది ఆచరణలో కి వచ్చిందని పురాణాలు చెబుతున్నాయన్నారు. ఉగాది పండుగ అంటే తెలుగువారి పండుగ అని, ఉగాది పచ్చడిని తిని కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు అన్నారు. ఉగాది అంటే యుగానికి ఆరంభం, ఇది కాస్త కాలక్రమేణ ఉగాదిగా మారింది. ఒక్కో ఏడాది వచ్చే ఉగాదిని ఒక్కో పేరుతో పిలుస్తారు. అంటే ఆ సంవత్సరం పేరుతో ఉగాది పండుగగా మారింది. ఈ ఏడాది అంటే క్రోధి నామ సంవత్సరం మార్చి 29న ముగుస్తుంది. ఆ తరువాత నుండి మార్చి 30 నుంచి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభం అవుతుందని, పురాణాలు చెబుతున్నాయని దారపనేని పేర్కొన్నారు.

## 37వ డివిజన్ లో పిల్లా సుదర్శన్ రావు ఆధ్వర్యంలో తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 37 వ,డివిజన్ లో సామారం చౌక్ లో తెదేపా 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విజయవాడ పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి తెదేపా జండా ఆవిష్కరణ చేశారు. మరుపిల్ల తిరుమలేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అలాగే రమణయ్య కూల్ డ్రింక్ షాప్ సెంటర్లో శ్రీరామ్ వెంకట సుబ్బారావు జండా ఆవిష్కరణ చేశారు. కేక్ కటింగ్ స్వీట్స్ పంపిణీలు చేశారు. ఈ కార్యక్రమంలో సీరం మల్లేశ్వరరావు, అమరా కృష్ణ, ప్రధాన కార్యదర్శి 37 డివిజన్ అడ్డూరి లక్ష్మణ, కాటు పిల్ల శివ, నాగ కుమార్, మువ్వల జయరాం, రమణ, శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొన్నారు.

## చేజర్లలో 43వ టిడిపి ఆవిర్భావ సభ కార్యక్రమం



**చేజర్ల మార్చి 29 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ స్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర చేజర్ల మండల టిడిపి అధ్యక్షులు రావి లక్ష్మీ నరసారెడ్డి ఆధ్వర్యంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సభను ఉద్దేశించి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావి లక్ష్మీ నరసారెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయకత్వంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని పేర్కొన్నారు.అలాగే నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీని 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేసిన సంక్షేమం ఎనలేనిదని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీని మోస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేయడంలో చంద్రబాబు నాయుడు కృషి అమోఘమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు చేజర్ల పెద్ద చెరువు అధ్యక్షులు అరవ గోపిరెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చెప్పుల పంపిణీ

**మండుటెండలో వీధి వీధితిరుగుతూ....పాదాలకు చెప్పులు తొడుగుతూ..ధీనులకు సేవలు**





**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండుటెండలో పిల్లలతో సహా కొంతమంది నిరుపేదలు చెప్పులు కూడా లేని కాళ్ళతో ఎండలో నడవలేక ఇబ్బంది పడటం గమనించిన కందుల పరమేశ్వర రావు వాళ్లకి అందుబాటులో ఉన్న చెప్పుల షాపులోఆ పిల్లలకు మరియు పెద్దలకు చెప్పులు కొని ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ఎండలో నిరుపేదరలు కాళ్లకు చెప్పులు కూడా లేకుండా పిల్లలతో స్త్రీ మూర్తులు నడవలేక ఇబ్బంది పడుతన్న వైనం గురించి తన పరమేశ్వరా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు పరమేశ్వరరావు



వివరంగా తెలియజేశారు వారి కష్టాలను విన్న వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యులు,ఈ విషయం తాము కూడా గుర్తించామని, ఎండలో తారు రోడ్డు మీద ఆ స్త్రీ మూర్తులు పిల్లలతో నడవలేక ఇబ్బంది పడుతున్న దయనీయ వైనం తాము కూడా గమనించామని తాము సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.విజయవాడ నగరంలో అనేక ప్రాంతాలలో చెప్పులు కూడా లేకుండా ఇబ్బంది పడుతున్న నిరుపేదలను గుర్తించి వాళ్లకి చెప్పులు పంపిణీ చేశారు. పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక/అధ్యక్షులు కందుల పరమేశ్వర రావు, పరమేశ్వర మోటార్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సభ్యులు వసుధ దుర్గారావు,ఈ కార్యక్రమంకి వెంటనే ఆర్థిక సాయం చేశారు. ట్రస్ట్ సభ్యులు (దాతలు)అట్లూరి శ్రీదేవి,కందుల నాగేశ్వరమ్మ ,ముంగి పూర్ణిమ,సీరా రమేష్ కుమార్ ,నేతి మహేశ్వర రావు,చిర్ర రామక్రిష్ణ ,కుక్కమల్ల ప్రసంగి,మేట్టపల్లి తులసి,దనావత్ సంతోష్, మెట్టపల్లి అయ్యప్ప , వేమూరి నాగేంద్ర ,డేగల రామారావు, పాల్గొని సహాయ సహకారాలు అందించారని కందుల వారికి ధన్యవాదాలు తెలిపారు.నిరుపేదలకు ఎప్పటికప్పుడు వాళ్ళ అవసరాలు తెలుసుకొని పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సభ్యులు సహకారంతో సహాయ సహకారాలు అందిస్తామని కందుల పరమేశ్వర రావు ఈ సందర్భంగా తెలియజేశారు.

## తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ కార్యాలయంలో......

**ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, వించిపేటలో ఎమ్ ఎస్ బేగ్ తెదేపా కార్యాలయంలో తెదేపా 43 వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్ ఎస్ బేగ్ తెదేపా జెండా ఆవిష్కరించారుఅనంతరం ఎం.ఎస్.బేగ్ మాట్లాడుతూ....1982 ముందు పేద ప్రజలు అనేక రకాలుగా ఇబ్బంది పడుతుంటే అన్న నందమూరి తారక రామారావు మన తెలుగు జాతికి ఏ విధంగాను నష్టం జరగకూడదని ఉత్తరాది రాష్ట్రాలకి, దక్షిణాది రాష్ట్రాలకి ఉన్న విభేదాలను ఎదిరించి మన రాష్ట్రం యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఎట్టి పరిస్థితుల్లో మన తెలుగువారి ఆత్మగౌరవం నిలబడాలని ఆనాడు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, తొమ్మిది మాసాల్లో ప్రజల మద్దతుతో, అధికారం చేపట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదని గుర్తు చేశారు. ఆనాడు రెండు రూపాయలకు కిలో బియ్యం, ప్రతి పేదవాడికి ఎన్టీఆర్ పక్క ఇళ్ళు, పేదవారికి పెన్షన్, వైద్య వసతి, ప్రతి ఊరికి బస్టాండ్, ప్రతి ఊరికి కరెంటు ఇలా ఎన్నో ప్రజల కనీస అవసరాలను తీరుస్తూ రామరాజ్య పరిపాలన చేసారు. తెలుగుదేశం పార్టీ ఒక సేవా దృక్పదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని బేగ్ అన్నారు. అన్న నందమూరి తారకరామారావు ఆశయాలను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పార్టీని వీడకుండా పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఈ రోజు నిజమైన పండుగన్నారు.గత ఐదు సంవత్సరాలలో జరిగిన అరాచకాన్ని ఎదుర్కొంటూ పోరాటాలు చేస్తూ ఎన్నో కేసులు పెట్టించుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకి ఈ సందర్బంగా 43వ ఆవిర్భావ దినోత్సవం అంకితం చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి యువనాయకులు నారా లోకేష్ విజన్ 2047 తో రాష్ట్రాని అభివృద్ధి బాటలో పెట్టాలనే సంకల్పంతో ఉన్నారని దానికి రాష్ట్ర ప్రజలందరు తోడుగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయి సుధాకర్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బూర కనకారావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తా

**రంజాన్ తోఫా పంపిణీలోఎమ్మెల్యే సుజనా చౌదరి**



**విజయవాడ పశ్చిమ మర్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైనార్టీల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తానని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు.పవిత్ర రంజాన్ పండుగ ను పురస్కరించుకొని శనివారం భవానీపురంలోని హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ దర్గా లో కూటమి నేతలతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికముస్లిం, మైనార్టీ సోదర ,సోదరీమణులకు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా కూటమి నేతలతో కలిసి రంజాన్ తోఫా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కుల మతాలకతీతంగా అఖండ మెజా రిటీ తో గెలిపించిన ముస్లిం, సోదరులకు మైనార్టీలకు అన్ని వర్గాల ప్రజలకు అండగా



ఉంటానన్నారు.పవిత్ర ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేయడం హర్షణీయమన్నారు. పశ్చిమ లో విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. పేద ముస్లిం, మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది రంజాన్ కి జీవన ప్రమాణాలు, ఇతర మౌలిక సదుపాయాలను గతం కన్నా మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రణాళికా బద్ధంగా పశ్చిమను అభివృద్ధి పరుస్తామని తెలిపారు. టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ సుఖ సంతోషాల మధ్య ముస్లిం సోదరులు రంజాన్ పండుగను జరుపుకోవడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి అనేక వేల మందికి రంజాన్ తోఫాను అందిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాలను సమానంగా చూస్తూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టడానికి సుజనా చౌదరి నిరంతరం పాటుపడుతున్నారన్నారు. పేద ముస్లిం మైనారిటీలకు రంజాన్ తోఫా అందించినందుకు ముస్లిం సమాజం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , బొమ్మసాని సుబ్బారావు, అబ్దుల్ ఖాదర్, బుల్లా విజయ్ కుమార్, ముస్తాక్ అహ్మద్, దుర్భేశుల హుస్సేన్ , ఏలూరి సాయి శరత్, తిరుపతి సురేష్, పైలా సురేష్,మంటి కోటేశ్వరరావు, మహేష్, ముదిగొండ శివ, మల్లెపు విజయలక్ష్మి, తదితర కూటమి నేతలు పాల్గొన్నారు,

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మచిలిపట్నం మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మహానేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి "మా తెలుగు తల్లికి మల్లెపూదండ" పాటను ఆలపించారు.ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి, కొల్లు ఫౌండేషన్ చైర్మన్ కొల్లు నీలిమ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మీడియాతో మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ 43 ఏళ్లుగా ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగి, రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిందని నీలిమ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, పార్టీ బలోపేతానికి చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని ఆమె పేర్కొన్నారు.ఇటీవల అకాల మరణం చెందిన 150 మంది కుటుంబ సభ్యులకు కొల్లు ఫౌండేషన్ ఆర్థిక సాయం ఈ సందర్భంగా కొల్లు ఫౌండేషన్ తరపున ఇటీవల అకాల మరణం చెందిన 150 మంది టీడీపీ కుటుంబ సభ్యులకు తలా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తల కుటుంబాలను ఎప్పుడూ టీడీపీ వదిలిపెట్టదని, ఎలాంటి సంక్షోభం వచ్చినా తోడుగా ఉంటుందని నీలిమ స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సహాయం కార్యక్రమం ద్వారా మరింత మంది కార్యకర్తలకు కొల్లు ఫౌండేషన్ సహాయంగా ఉంటుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు కొనకళ్ళ జగన్నాథరావు బుల్లయ్య, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పళ్ళపాటి సుబ్రహ్మణ్యం, పిప్పళ్ళ వెంకన్న, రైతు నాయకులు గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొని, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు గారి ఆశయాలను కొనసాగిస్తూ, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో టీడీపీ భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్యకర్తలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 50 వ,డివిజనులో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**50వ డివిజన్ వించిపేట మేకలవారి వీధి వద్ద పేటేటి రాజమోహన్ నూతనంగా ఏర్పాటు చేసిన తెదేపా జెండా దిమ్మ వద్దతెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ తెదేపా అధ్యక్షులు కుప్పల గంగాధర్ రెడ్డి శనివారం జెండా ఆవిష్కరణ చేసి పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఎన్టీఆర్ జిల్లా బీసీ కార్యదర్శి యట్లా శ్రీనివాస్ ప్రసాద్ , డివిజన్ కార్యదర్శి కాళ్ళ ఈశ్వర్, గొంగటి సుధాకర్ ,ఐటీడీపి కోఆర్డినేటర్ వీర్ల వాసు, తెలుగు యువత నాయకులు దాడి మురళి, పెటేటి రాజకుమార్, కొండాపు బుజ్జి, పలివెల బుజ్జి దుర్గా రెడ్డి, మరియు తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రెడ్డిగూడెం మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.తెలుగు ప్రజల ఆత్మగౌరవ పునస్థాపనకు పునాది వేసిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రెడ్డిగూడెంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనందమూరి తారక రామారావు ఆశయాలే ఈ పార్టీకి మూలాధారం అని తెలుగు జాతి మనుగడకు ఆత్మగౌరవానికి, ప్రజల హక్కులకు ఈ పార్టీ శ్రమించి విజయాలను నమోదు చేసింది. అని తెలిపారు.అలాగే పార్టీ జాతీయ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశల్ని ఇచ్చే విధంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.విజన్ 2047, డిజిటల్ ఆంధ్రప్రదేశ్, యువతకు ఉపాధి, వ్యవసాయానికి మద్దతు, ఆరోగ్యానికి ప్రాధాన్యత వంటి అనేక రంగాల్లో చంద్రబాబు పరిపాలన ప్రజల మనసులను గెలుస్తోందన్నారు."రాబోయే కాలంలో మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నాయకత్వంలోతెలుగుదేశం పార్టీ గ్రామ గ్రామాన బలంగా ఎదగాలని, ప్రజల ఆశీస్సులు పొందాలని మనమందరం కృషి చేయాలి" అని ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, ఉయ్యూరి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జయ హోమ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన...సీనియర్ జర్నలిస్ట్ అరుణ్ కుమార్ త్యాగి



**జవహర్ నగర్,మార్చి,29:(వార్తా ప్రభ )**సీనియర్ జర్నలిస్ట్ సత్యకామ్ న్యూస్ ఛానల్ ఎండి ఏకే అరుణ్ కుమార్ త్యాగి ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. సికింద్రాబాద్ ప్రాంతంలోని క్లాక్ టవర్ దగ్గర, గాంధీ హాస్పిటల్ సమీపాన పేదలకు అన్నదానాన్ని నిర్వహించిన జయ హోమ్స్ ఫర్ గర్ల్ చైల్డ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పేద ప్రజలకు ప్రయాణికులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి హాజరైన సీనియర్ జర్నలిస్టు అరుణ్ కుమార్ త్యాగి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపమని, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో పేదలు ప్రయాణికులు, వృద్ధులు తదితరులు, గాంధీ ధావకాన దగ్గర పేద ప్రజలు తమ వైద్యం కోసం హాస్పిటల్ కు వచ్చి రోడ్లమీద ఉంటూ తమ దగ్గర బంధువులను దావకానకు తీసుకువచ్చి వైద్యం చేయిస్తున్నారని, రోగుల సహాయకులకు ఈ అన్నదానం ఎంతగానో ఉపయోగపడుతుందని అరుణ్ కుమార్ త్యాగి తెలిపారు. పేదలకు సేవ చేస్తేనే ఆత్మ సంతృప్తి లభిస్తుందని, సేవే దైవమని, అది మనిషికి ప్రాణం అని అన్నారు. నిత్యం ఎంతోమంది పేదలు సికింద్రాబాద్ క్లాక్ టవర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారు పస్తులతో జీవిస్తున్నారని పేదరికంతో కడు ధైర్యాన్ని అనుభవిస్తూ జీవచ్ఛవాల క్లాక్ టవర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారి కోసం ఈ అన్నదానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పేదల్లోనే ఆ దేవుడు కనిపిస్తున్నాడని, పేదలకు అనాధలకు సేవ చేయడమే తన లక్ష్యమని జయ హోమ్ ఫర్ గర్ల్ చైల్డ్ సంస్థ ఉద్దేశం ఇదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీ

**అన్నగారి ఆశయ సాధనకు అనుగుణంగా ముఖ్యమంత్రి పాలన**
**జంపాల సీతారామయ్య**
**కొండపల్లిలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**ఇబ్రహీంపట్నం మార్చి 29(వార్తా ప్రభ ప్రతినిధి):**తెలుగు ప్రజల ఆత్మగౌరవ కోసం పుట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు పార్టీ నెలకొల్పారని తెలిపారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. కొండపల్లి పట్టణం లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జంపాల సీతారామయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకులు అన్నగారి ఆశయ సాధనాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ, చట్టసభల్లో వారికి స్థానం కల్పిస్తూ సంక్షేమ అభివృద్ధి నినాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తున్నారని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ఎందరో నాయకులను అట్టడుగు వర్గాల నుండి తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని అన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు నాయకులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చెన్ను బోయిన చిట్టి బాబు,కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు చుట్టకుదురు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు గంగ మధుసూదన్ రావు,కౌన్సిలర్ ధరణికోట విజయలక్ష్మి ,మైలా కూచిపూడి దిలీప్ కుమార్,కొత్తపల్లి ప్రకాష్, మేడ శ్రీనివాసరావు ,పులి దాసు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా నాగ నూకాంబిక 49 వ, ఉగాది జాతర ఉత్సవాలు



**విజయవాడ పశ్చిమ మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నాగ నూకాంబిక అమ్మవారి జాతరకు ఎంతో విశిష్టత ఉందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రధాన రహదారిలోని శ్రీ శ్రీ శ్రీ నాగ నూకాంబిక అమ్మవారి దేవస్థాన 49 వ ఉగాది జాతర మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గరక , గణాచారి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మల్లాది విష్ణు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఉగాదికి ముందురోజు నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా నూకాంబికను భక్తులు కొలుస్తారని.. జాతర ప్రారంభానికి ముందుగా తలలపై గరగలు పెట్టుకుని ఆ ప్రాంతమంతా తిరగటం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ఉత్సవాలకు స్థానికులే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొంటారని చెప్పారు. నూకాంబిక అమ్మవారి దివ్య ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు జరిగినా "బారాస" దే అధికారం

**ముస్లిం సోదరులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బారాస నేత రవీందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,మార్చి 29 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లిలోని స్థానిక ముస్లింలకు నిత్యావసర సరుకులను బారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ అందజేశారు. ముస్లిం సోదరులకు ఆయన రంజాన్ శుభాకాంక్షలను తెలిపారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ తో ముద్రించిన బ్యాగ్ తో పాటుగా నిత్యావసర సరుకులను అందజేసినట్లుగా వెల్లడించారు. కేటీఆర్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. మనకు తోచిన విధంగా సహాయం చేద్దామని కోరారు. బ్యాగ్ లపై ప్లాస్టిక్ ను నిషేదిద్దాం అని పిలుపుతో పర్యావరణాన్ని కాపాడేందుక అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ ను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని వెల్లడించారు. భారాస పాలనలో ముస్లింలకు అండగా నిలిచారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్నారని చెప్పారు. కేసీఆర్ పాలనలో మైనార్టీలకు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని విమర్శించారు. ముస్లింలే కాదు సబ్బండ వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. షాదీ ముబారక్ తో పేద ముస్లింల వివాహానికి పెద్దన్నలా కేసీఆర్ అండగా నిలిచారని గుర్తు చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా భారాసనే అధికారంలోకి రాబోతుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



**మల్కాజిగిరి :మార్చి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మౌలాలిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన రాజు స్థానిక ముస్లిం పెద్దలు కమర్ భాయ్ కలిసి నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ గంగా జమున తెహజీబ్ అలాగే హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే విధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు, తెలంగాణ హిందూ సోదరులకు ఉగాది శుభాకాంక్షలు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, బీ కే శ్రీనివాస్, ఆర్ ఎస్ ఎస్ ముస్లిం మంచ్ సౌత్ ఇండియా అధ్యక్షులు సత్తార్ భాయ్ , కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, మైనారిటీ నాయకులు ఫరీద్ భాయ్, షకీల్, ఫరూక్, ఖుద్దూస్, క్రాంతి, దాస్, ఇస్తారీ పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, స్వతంత్రాలను అందించే హక్కులు పౌరహక్కులు

**మడపల్లి ఎస్టీ కాలనీలో ప్రజలతో తహాశీల్దారు బి.మురళి**



**చేజర్ల మార్చి 29 (వార్తాప్రభ)** మండలంలోని మడపల్లి గ్రామ ఎస్టీ కాలనీ నందు శనివారం చేజర్ల మండల తహాశీల్దారు బి. మురళి పౌరహక్కుల దినోత్సవ సమావేశమును నిర్వహించడం జరిగింది. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ హాయిగా నిర్మాణాయు తంగా అభివృద్ధికరంగా జీవించడానికి రాజ్యాంగంలో కొన్ని హక్కులను పొందుపరచడం జరిగిందని పేర్కొన్నారు. ఆ హక్కులు దేశంలో ప్రతి ఒక్కరికి వర్తిస్తాయి ఆ గ్రామ ప్రజలకు వివరించారు. జీవించే హక్కు కుటుంబ జీవిత హక్కు విద్యా హక్కు వ్యక్తిగత స్వేచ్ఛ మత స్వేచ్ఛ హక్కు భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ స్వేచ్ఛగా తిరిగే హక్కుపత్రికా స్వేచ్ఛ పౌరులకు తమ అభిప్రాయాలను వార్తా పత్రికల్లో పత్రికల్లో వ్యక్తపరిచే హక్కు ఉందన్నారు. న్యాయ హక్కుసంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు సాంస్కృతిక స్వేచ్ఛకు హక్కు ఒప్పంద హక్కు ఇవన్నీ భారత పౌరులకు ఉన్న ప్రాథమిక అవసరమైన హక్కులు అన్నారు. అలాగే ప్రతి వ్యక్తి సరైన మార్గంలో వ్యవహరించడానికి నైతికంగా బాధ్యతాయుతంగా ప్రవర్తించడానికి ఇవన్నీ అవసరం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బంది అంగన్వాడీల టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అనుమసముద్రంపేట మార్చి 29 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్పేట మండలంలో 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏఎస్పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి జెండాను ఆవిష్కరించారు. అలాగే కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయడు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారిని నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత టిడిపి పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి దక్కుతుందని పేర్కొన్నారు. ఎన్నో ఒడిదుడుకు లు ఎదుర్కొన్న పార్టీ బలంగా నిలబడింది అంటే అందుకు కార్యకర్తలు నాయకులు సమర్థవంతమైన నాయకత్వమే కారణమన్నారు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు.

## నాగారం మున్సిపాలిటీ కొండా జంగారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న టిటిడి దేవస్థానం బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి**



**కీసర,నాగారం, మార్చి,29:(వార్తా ప్రభ)**తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు కొండా జంగా రెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు జరిగాయి. టీడీపీ జెండా ను శనివారం టీటీడీ దేవస్థానం బోర్డు మెంబెర్ నన్నూరి నర్సిరెడ్డి జెండాను ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఎన్టీఆర్ గొప్ప నాయకుడు అని కొనియాడారు. పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు అని తెలిపారు. ప్రజల గుండెల్లో చిరా స్థాయి గా నిలిచిపోయిన నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, టిడిపి మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి సుంకరి వెంకటేష్, టిడిపి అధ్యక్షులు టి. హరికృష్ణ, కంటెస్టెడ్ కౌన్సిలర్, కొండా సుజాత, కంటెస్టెంట్ కౌన్సిలర్, టి. ఆశాబిందు,ఎన్. ఉమశంకర్ గౌడ్, టీడీపీ నాయకులు కోటేశ్వరరావు, ఆంజనేయులు ఉదిష్ఠ , బ్రహ్మం చౌదరి, అంజిరెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నియో గీతాంజలి స్కూల్లో ఘనంగా ఉగాది సంబరాలు.



**కూకట్ పల్లి,మార్చి 29(వార్తప్రభ):**ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో వేడుకలు వైభవంగా జరిగాయి. ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల స్కూల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేబిఎన్ కళాశాల్లో సందడి సందడిగా ఉగాది వేడుకలు



**విజయవాడ పశ్చిమ, మార్చి 29:(వార్తా ప్రభ ప్రతినిధి)**అచ్చ తెలుగు సంప్రదాయాన్ని ప్రతి బింబించే వస్త్రధారణ, కవితాగానాలు, ఉగాది గీతాలాపనలతో నగరంలోని కేబిఎన్ కళాశాలలో ఉగాది వేడుకలు ఆద్యంతం సందడి సందడిగా సాగాయి. కెబిఎన్ కళాశాల యుజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం ఉగాది వేడుకలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని ప్రాంతాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరుపుకునే ఉగాది వేడుకలను ఆ ప్రాంత వస్త్రధారణతో విద్యార్థులకు ఆకట్టుకునేలా ప్రదర్శించారు. రాబోయే విశ్వావసు ఉగాది అందరికీ మంచి చెయ్యాలని కోరుతూ విద్యార్థులు కవితాగానం చేసారు. అనంతరం కళాశాల సెక్రటరీ డాక్టర్ తూనుకుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ తెలుగు సంప్రదాయానికి, ఆచారాలకు ఉగాది పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కాలాన్ని ఆధారంగా చేసుకుని భారతీయ ఖగోళ విజ్ఞానవేత్తలు వేల సంవత్సరాల క్రితం చేసిన కృషికి ఉగాది సంకేతంగా నిలుస్తుందన్నారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేశ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు విద్యార్థులకు బహుమతులు అందించారు. ఉమెన్ స్టడీస్ సెంటర్ సమన్వయకర్త వి.శ్రీదేవి, వనమాదేవి, స్వాతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న



**ఇబ్రహీంపట్నం మార్చి 29(వార్తా ప్రభ ప్రతినిధి) :**మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఆధ్వ ర్యంలో ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసిన పిల్లలను గుర్తించి వారికి తిరిగి పాఠశాలలకు చేర్పించాలని అందరూ బాధ్యతగా భావించాలని కోరారు. ముఖ్యంగా బాల్య వివాహాల నిషేదం,బాల కార్మిక నిర్మూలన వంటి చట్టాలను సమగ్రంగా అమలు చేయాలని సూచించారు. మండల పరిషత్ అధికారిణి సునీత శర్మ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో లింగ సమానత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, తద్వారా బాలికలపై జరుగుతున్న దురాగతలను అరికట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా బాలల సంరక్షణ అధికారి దుర్గా ప్రసాద్ బాలల హక్కులు మరియు మిషన్ వాత్సల్య పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పుష్పలత, ఇబ్రహీంపట్నం ఐసిడిఎస్ సూపర్వైజర్లు మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు సర్పంచులు,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# తలసరి ఆదాయం, జీడీడీపీలో జిల్లాను ముందంజలో నిలపాలి

- స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు అధికారులు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలి
- జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు
- ఖిల్లాపై డీఆర్సీ నిర్వహించడం అభినందనీయం
- జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో ఇన్ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్





**ఇబ్రహీంపట్నం మార్చి 29(వార్తా ప్రభ ప్రతినిధి):** పర్యాటక, ఆతిథ్య రంగాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో స్వర్ణాంధ్రఏ2047 దార్శనికతకు అనుగుణంగా వినూత్న ఆలోచనతో శనివారం కొండపల్లి కోట లో జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి, రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన ఎన్టీఆర్ జిల్లా రెండో జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశం జరిగింది. ముందుగా గత నవంబర్ 30న జరిగిన తొలి డీఆర్సీ సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన, చర్చించిన 113 అంశాలపై తీసుకున్న చర్యలను సమావేశం ముందుంచారు. కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు, మిరపకు కనీస మద్దతు ధర, తుమ్మలపాలెం ఎత్తిపోతలకు విద్యుత్ సరఫరా, పోలంపల్లి ప్రాజెక్టు మరమ్మతులు, ముక్త్యాల ఎత్తిపోతల పథకం, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఏపీఐఐసీ భూముల గుర్తింపు, పెనుగంచిప్రోలు ఎత్తిపోతలకు మరమ్మతులు, నందిగామ సీహెచ్సీ అప్గ్రేడేషన్.. ఇలా వ్యవసాయ, అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవా రంగాలకు చెందిన వివిధ అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. వ్యవసాయ, ఉద్యాన రైతులతో పాటు విజయవాడలోని వివిధ కాలనీల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బెడదపైనా, వీధి కుక్కల సమస్యపైనా సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా, పేదల జీవన ప్రమాణాలు పెంచాలనే సంకల్పంతో జిల్లాను అన్ని రంగాల్లోనూ పురోగతి దిశగా పయనించేలా చేసేందుకు వినూత్న ఆలోచనతో కొండపల్లి ఖిల్లాపై జిల్లా సమీక్షా కమిటీ సమావేశాన్ని నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో జిల్లాను తలసరి ఆదాయంలోనూ, స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడీడీపీ)లో ముందుండేలా సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎన్టీఆర్ జిల్లా తలసరి ఆదాయం రూ. 3,53,150గా ఉందని.. 2025-26లో తలసరి ఆదాయ లక్ష్యాన్ని రూ. 4,17,412గా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. తలసరి ఆదాయంలో ఎన్టీఆర్ జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందని.. ఈ విషయంలో ఆరోగ్యకర పోటీతత్వంతో జిల్లాను తొలిస్థానానికి తీసుకొచ్చేందుకు, అదేవిధంగా జీడీడీపీ, జీడీవీఏ లక్ష్యాలను కూడా చేరుకునేందుకు ప్రతి శాఖకు చెందిన అధికారులు వినూత్న ఆలోచనలతో ముందుకురావాలన్నారు. 2025-26లో వ్యవసాయ రంగ వృద్ధిలో పురోగతి లక్ష్యం 15.94 శాతం, పారిశ్రామిక వృద్ధి లక్ష్యం 18.57 శాతం, వాణిజ్యం, హోటళ్లు, రెస్టారెంట్లు రంగ వృద్ధి లక్ష్యం 22.22 శాతంగా ఉన్నట్లు మంత్రివర్యులు వివరించారు.

**రాజకీయ వివక్షకు తావులేకుండా సంక్షేమం..**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను రాజకీయ వివక్షకు తావులేకుండా చివరిమైలు లబ్ధిదారునికీ చేరువచేసేందుకు అధికారులు కృషిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

**పర్యాటక హబ్గా తీర్చిదిద్దేందుకు కృషి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**హోటళ్లు, ట్రావెల్ అసోసియేషన్లతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాలతో పలు దఫాల్లో సమావేశాలు నిర్వహించి మూడు రోజుల టెంపుల్ టూరిజం, నాలుగు రోజుల టూరిజం ప్యాకేజీలకు రూపకల్పన చేయడం జరిగిందని.. ఇవి మరో వారం పదిరోజుల్లో అందుబాటులోకి వస్తాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఆర్థిక వ్యవస్థలో సేవా రంగం వాటా 2024-25లో 67.19 శాతంగా ఉందని.. 2025-26లో ఈ లక్ష్యం 67.29 శాతమని.. ఈ గణాంకాలను చూస్తే జిల్లా సేవరంగం అభివృద్ధికి చాలా అవకాశాలున్నాయన్నారు. సేవారంగంలో ఆతిథ్యం, పర్యాటకం భాగస్వామ్యం చాలా ఎక్కువని, అందుకే ఈ రంగం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఓ చిన్న ఆలోచన పెద్ద మార్పునకు దారితీస్తుందని.. కొండపల్లి ఖిల్లాను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సీఎస్ఆర్ నిధులతో పనులు జరుగుతున్నాయని.. త్వరలోనే లేజర్ షో అందుబాటులోకి వస్తుందన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి బ్రాండింగ్ కల్పించేందుకు వివిధ వర్గాల మేధావుల నుంచి సలహాలు సూచనలు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, తంగిరాల సౌమ్య, గద్దె రామ్మోహన్ రావు, శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), కొలికపూడి శ్రీనివాసరావు, సీపీవో వై.శ్రీలత, జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, విజయవాడ ఆర్డీవో కె.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, కంచాకోడూరు
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 తేది : 20-03-2025

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, కంచాకోడూరు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01-04-2025 నుండి 31-03-2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది:31-03-2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | కంచాకోడూరు ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 3) | ఆది ఆంధ్రపల్లి ట్యాంకు ఆపరేటర్ ఇద్దరు వ్యక్తుల సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- కోళ్ల హనుమంతరావు
సర్పంచ్
కంచాకోడూరు గ్రామ పంచాయితీ

సం/- సాలా మహేశ్వరరావు
కార్యదర్శి
కంచాకోడూరు గ్రామ పంచాయితీ

## గ్రామ పంచాయితీ కార్యాలయం, రామానుజ వర్ధల్లపల్లి
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 తేది : 20-03-2025

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, రామానుజ వర్ధల్లపల్లి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01-04-2025 నుండి 31-03-2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది:31-03-2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంకు ఆపరేటర్ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీమతి రాజులపాటి రేణుకమ్మ
సర్పంచ్
రామానుజ వర్ధల్లపల్లి గ్రామ పంచాయితీ

సం/- గంజాల నవీన్ కుమార్
కార్యదర్శి
రామానుజ వర్ధల్లపల్లి గ్రామ పంచాయితీ

## బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భవించిన పార్టీ టీడీపీ



**కోడూరు, మార్చి 29 (వార్తాప్రభ) :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కోడూరు ప్రధాన సెంటర్లో టీడీపీ జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంచారు. పార్టీ ఆవిర్భవించిన కొద్ది సమయం లోనే అధికారంలోకి వచ్చి కిలో రెండు రూపాయల బియ్యం లాంటి పథకాలను ప్రవేశపెట్టి పేదవాడికి అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాధరణ పొందుతూ కోటి పార్టీ సభ్యత్వాలు కలిగిన పార్టీ టీడీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఈనెల 31న గ్రీవియన్స్ సెలవు..



**పిఠాపురం,మార్చి 29 (వార్తాప్రభ) :** ఈనెల 31వ తేదీ సోమవారం నాడు ప్రజాఫిర్యాదు పరిష్కార వ్యవస్థ కార్యక్రమం రంజాన్ పండుగ పురస్కరించుకుని. గ్రీవెన్స్ (పి జి ఆర్ ఎస్) నిర్వహింపబడదని పాడా పిడి ఏ. చైత్ర వర్షిని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు పిఠాపురం నియోజవర్గ ప్రజలు ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా ఉండాలి..

● 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి. సుబ్రహ్మణ్యం



**గుడివాడ,మార్చి 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం శనివారం గుడివాడ రూరల్ మండలం, తమిరిశ గ్రామంలో పోక్సో యాక్టు మీద ది చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార కమిటి, గుడివాడ, శ్రీ జి. సుబ్రహ్మణ్యం గారు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ పిల్లల మీద జరిగే లైంగిక వేధింపులను తల్లిదండ్రులు గుర్తించాలని, వారితో సమయం కేటాయించాలనీ, అలాగే వారిని ఎల్లప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఎవరైనా మాటల ద్వారా గాని, చేతల ద్వారా గాని, సైగలద్వారా గాని ఎవరినీ వేధించరాదని హెచ్చరించారు. ఇబ్బందికర పరిస్థితులు ఎవరైనా బాల బాలికలు ఎదుర్కొన్నప్పుడు వారిని కంటికిరెప్పలా కాపాడాలని.. ముఖ్యంగా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు వారికి మార్గదర్శకులుగా ఉండాలని తెలిపారు. ఈ చట్టం బాధితులకు అండగా నిలుస్తుందని తెలిపారు. ముద్దాయిలకు ఈ చట్టంలో కఠినశిక్షలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ గురుమూర్తిరెడ్డి, ఎంపిడిఓ, ఎస్సై శ్రీనివాసు, సర్పంచ్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వి.కే.ఆర్ & వి.యన్.బి ఇంజినీరింగ్ కాలేజీలో ఘనంగా జరిగిన 17వ వార్షికోత్సవ వేడుకలు





**గుడివాడ,మార్చి 29 (వార్తాప్రభ) :** శనివారం గుడివాడ -వీ.కే.ఆర్, వీ.యన్.బి అండ్ ఏ.జి.కె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో 17 వ వార్షికోత్సవ వేడుకను కళాశాల ఆడిటోరియమ్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఫార్మర్ ఛైర్మన్ మరియు జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం, కాకినాడ కి చెందిన సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెస్సర్ డా. పిన్నమనేని ఉదయభాస్కర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కళాశాల వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, విద్యార్థులు పట్టుదలతో కృషి చేస్తే మన దేశంలో నిరుద్యోగ సమస్య వుండదన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతీ రంగంలో ఇంజినీర్ల యొక్క ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థులు తమ తరగతి పాఠ్యాంశాలనే కాక కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు అధునాతన సాంకేతిక పురోగతిపై అవగాహన కలిగి ఉంటే సునాయాసంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ శాఖలలో మంచి ఉద్యోగాన్ని పొందగలరన్నారు. కళాశాలలో బీ.టెక్ మరియు ఎమ్.బి.ఏ విద్యార్థులకు నిరంతరం జరుగుతున్న ప్లేస్మెంట్ డ్రైవ్ల పట్ల ఆయన హర్షం వ్యక్తపరిచారు. అనంతరం విశ్వవిద్యాలయం నిర్వహించిన పరీక్షలలో అత్యంత ప్రతిభ చూపిన 40 విద్యార్థులకు జ్ఞాపికలు మరియు ప్రశంసా పత్రాలను అందచేశారు. కళాశాల సెక్రటరి మరియు కరస్పాండెంట్ కోదండరామయ్య క్రీడలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు మెడల్స్ మరియు ట్రోఫీలను బహూకరించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి.ప్రసాదరావు, వార్షికోత్సవ కన్వీనర్లు ఎమ్.నాగు, కొల్లిపర దుర్గా ప్రసాద్, అకడమిక్ డీన్స్, విభాగాధిపతులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఎమ్.బి.ఏ అధ్యాపకురాలు సీ.హెచ్.శ్రావణి వంద సమర్పణ చేశారు.

## రంగయ్య అప్పారావుపేట గ్రామంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హనుమాన్ జంక్షన్, మార్చి 29 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు దేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ధోనే అశోక్ తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగం శ్రీధర్ మాట్లాడుతూ మన ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని ప్రారంభించి అప్పటివరకు రాష్ట్రంలో ఏకపక్షంగా పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా పార్టీని తీర్చిదిద్దారని.. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించడంతోపాటు, ఐటీ విప్లవం, వ్యవసాయం, విద్య, ఉపాధి, ఇలా ప్రతి రంగంలోనూ తెలుగుదేశం పార్టీ చేసిన కృషి అమోఘమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కానూరి వేణుగోపాలరావు, పొట్లూరి సీతారాం ప్రసాద్, పరుచూరి రామకృష్ణ, కొల్లిపర కిషోర్, తుమ్మల రాము, చీకటి రామకృష్ణ, కొల్లిపర శ్రీనివాస్ ,కోమ్మినేని శివ, దోనే సుబ్బు, ధోని రాము, పరుచూరి బుచ్చిరామయ్య, కొత్తపల్లి రాజేశ్వరరావు, లింగం నవీన్, లింగం బాపయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు,నల్లి బోయిన శ్రీను, మామిడాల సుబ్బారావు, కొక్కిరపాటి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణి



**గుడివాడ,మార్చి 29 (వార్తాప్రభ) :** పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా స్థానిక ముబారక్ సెంటర్లో ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా మరియు నూతన వస్త్రాలు బిజెపి నాయకులు అందజేసారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో మన భారతదేశం మరింత అభివృద్ధి అవుతుందని ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి మన రాష్ట్రం అభివృద్ధి పొందుతుందని, ఈ రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం కఠిన ఉపవాస ప్రార్థనలు చేస్తూ సర్వ మానవాళి అంతా బాగుండాలని ప్రార్థనలు చేస్తారని ఆ ప్రార్థనలు ఫలించి మన దేశమంతా బాగుండాలని ఆ అల్లాని వేడుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం కన్వీనర్ సూరే గాంధీ, పట్టణ మాజీ అధ్యక్షులు ఎర్రపోతు అర్జున్, గానుగుల రాజా, పట్టణ మహిళా నాయకురాలు బోనం గోపిక, రీటా, షాలిని, లంకా రాంబాబు తదితరులు పాల్గొన్నారు. షైనింగ్ స్టార్ స్కూల్ లో ఉగాది, రంజాన్ సంబరాలు లో పాల్గొన 11వ వార్డు టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబిన్



**శ్రీ షైనింగ్ స్టార్ స్కూల్, గుడివాడ నందు.. :** పవిత్రమైన రంజాన్ మాసం మరియు ఉగాది పండగ సందర్భంగా గుడివాడ పట్టణం 11వ వార్డు శ్రీ షైనింగ్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ లింగమనేని స్రవంతి ఏర్పాటుచేసిన రంజాన్ మరియు ఉగాది సెలబ్రేషన్ లో పాల్గొన్న 11వ టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబిన్, షేక్ కరిముల్లా, మియాఖాన్ మసీద్ ఇమామ్ అక్బర్ అలీ, రంజాన్ పండగ సందర్భంగా ఉద్దేశించి పిల్లలకు మత గురువు ఇమామ్ అక్బర్ అలీ ప్రసంగించి అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉగాది పండగ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ లింగమనేని స్రవంతి పిల్లలకు ఉగాది ప్రత్యేకతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్టాఫ్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

● అధ్యక్షుడిగా తుమ్మలచర్ల శ్రీనివాసులు..



తుమ్మలచర్ల శ్రీనివాసులు

**గుడివాడ,మార్చి 29 (వార్తాప్రభ) :** గుడివాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. 2025-26 సంవత్సరానికి గాను నిర్వహించిన ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తుమ్మలచర్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా వీవీకె దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బి. క్రాంతి, కోశాధికారిగా యు. కోటేశ్వరరావు, గ్రంథాలయ కార్యదర్శిగా పి. వెంకటరాజు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన న్యాయవాది పటాన్ బాజీఖాన్ తెలిపారు. వీరితో పాటు జాయింట్ సెక్రటరీగా జీఎన్హెచ్ తిరుమలరావు, స్పోర్ట్స్ కార్యదర్శిగా ఎం.లక్ష్మి, మహిళా ప్రతినిధిగా సీహెచ్ ప్రమీలారాణి, 16 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు.

## బళ్ళా కు విశ్వగురు ఉగాది పురస్కారం



**కాకినాడ,మార్చి 29 (వార్తాప్రభ) :** విశ్వగురు వరల్డ్ రికార్డ్స్(హైదరాబాద్) వారిచే కాకినాడ రాయల్ పార్కు కాన్ఫరెన్స్ హాల్ నందు సంస్థ సీఈఓ సత్యవోలు రాంబాబు ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు 2025 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి ఉమర్ అలీషా,తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీర శంకర్,రాజమండ్రి కమాండెంట్ ఎస్పీ కొండా నరసింహరావు,9టీవీ సీఈఓ పైడికొండల కిషోర్ కుమార్ ల చేతుల మీదుగా గత 25 ఏళ్ళగా ప్రజల పక్షాన ప్రజలకు అనేక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచితంగా ప్రాథమిక వైద్య సేవలు, సామాజిక సేవలకు గాను ఉగాది పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ చైర్మన్ సుందరపల్లి గోపాలకృష్ణ, వైస్ చైర్మన్ కేవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు కె. తాతారావు, సిహెచ్.ఏడు కొండలు,అబ్దుల్ రహమాన్ ఖాన్,కె. శ్రీనివాసరావు, రవికుమార్, వీరభద్రరావు తదితరులు బళ్ళా శ్రీనివాసరావును అభినందించారు.

## సీఎం చంద్రబాబు స్ఫూర్తితో ఎమ్మెల్యే రాము నిర్విరామకృషి -గుడివాడ టిడిపి నాయకులు

● గుడివాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..





**గుడివాడ,మార్చి 29 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఉదయం ఘనంగా జరిగాయి. ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో.. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు, కార్యాలయ ప్రాంగణంలో పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మీడియాతో మాట్లాడుతూ 4 దశాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాలకు పార్టీ అండగా నిలిచిందని నాయకులు తెలిపారు. ఓటర్లుగా మిగిలిపోయిన అనేక సామాజిక తరగతులను అధికారానికి చేరువ చేసిన ఘనత.. అణగారిన వర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండానే అని నాయకులు కొనియాడారు. అన్నా ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా, సీఎం చంద్రబాబు స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల మంచి కోసం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అహర్నిశలు శ్రమిస్తున్నారని నాయకులు కొనియాడారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీగా వెళ్లిన పార్టీ నాయకులు.. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని), ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, చేకూరు జగన్ మోహన్ రావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు.. గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరెకపూడి రామశాస్త్రులు, కంచర్ల సుధాకర్, షేక్ జానీ, కొడాలి రామరాజు, మెరుగు మోజెస్, పంద్రాజు సాంబయ్య, పేద్దు వీరభద్రరావు, ముల్లపూడి రమేష్ చౌదరి, పోలాసి ఉమా, అడుసుమిల్లి శ్రీనివాస్, నెరుసు బోసు, అరిపిరాల రవి, గడ్డం ప్రకాష్, దాసు శ్యాం కుమార్, కుంచనపల్లి సుబ్రహ్మణ్యం, కోడూరి ప్రభు, చాగంటిపాటి దేవేంద్రుడు, యార్లగడ్డ సుధారాణి, తూము పద్మజ, ఎన్టీఆర్ కాలనీ ద్వారక, పొట్లూరి కృష్ణారావు, బొంబాయి శ్రీను, సింగవరపు ప్రభాకర్, బొడ్డు శివశ్రీ, వసంతవాడ దుర్గారావు, వీర్ల వెంకటేశ్వరరావు, మెరుగు మాల బ్రహ్మయ్య, పట్టపు చిన్నా, లింగం చిట్టిబాబు, షేక్ సర్కార్, సయ్యద్ మున్వర్, శొంఠి రామకృష్ణ, షేక్ ఇబ్రహీం, కొల్లి రమ్య, పొట్లూరి రమాదేవి, మాదాల సునీత, జయశ్రీ, గొర్ల శ్రీలక్ష్మి, మేరీ సంతోషం, లలిత, ప్రశాంతి, వడ్డాది నాగరాజు, మిక్కిలినేని రమేష్, భవాని, సమ్మెట బ్రహ్మాజీ, దారపురెడ్డి మనీశ్వరరావు, 36వవార్డు రాఘవేంద్ర, రెడ్డి షణ్ముఖ, పైడిముక్కల వంశీ, తెలుగు మహిళలు, తెలుగు యువత, పార్టీ అనుబంధం భాగాల నాయకులు.. పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు మండలం పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు





**హనుమాన్ జంక్షన్,మార్చి 29 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్,వీరవల్లి, కాకులపాడు గ్రామాలలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు. వీరవల్లి తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామ పార్టీ అధ్యక్షులు లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ నందమూరి తారక రామారావు నిలువెత్తు విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కారణ జన్ముడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు, పార్టీపెట్టిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి రాజకీయాల్లో వినూత్న వరవడి సృష్టించరని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సురేంద్ర మోహన్ బెనర్జీ నిరుపేద మహిళలకు జాకెట్ క్లాత్ తో ఆర్థికంగా సహకారం అందించారు. 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్,కలపాల శ్రీధర్, అమృతపల్లి సూర్యానారాయణ, లంక అజయ్, సర్పంచ్ పిల్లా అనిత, గండి వెంకట రామారావు, గుండపనేని సుబ్బారావు, నందమూరి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.కాగా కాకులపాడులో చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు, హనుమాన్ జంక్షన్ లో మండల పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, వీరమాచినేని సత్యప్రసాద్ , వీరమాచినేని బుజ్జి, మేడేపూడి రామ్మోహన్ రావు, వడ్లల్లి లక్ష్మి,ఆధ్వర్యంలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు.

## సంక్షేమ సారధి ఎన్టీఆర్ - అభివృద్ధి ప్రదాత చంద్రబాబు

● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ ●ఘనంగా తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రామచంద్రపురం,మార్చి 29 (వార్తాప్రభ) :** తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం ఒక సంచలనం.. మొదటి గెలుపు ఒక చరిత్ర.. పార్టీ కార్యకర్తలే మా బలం.. వారే మా అధినేతలు వారి త్యాగాలు ఎప్పటికీ మర్చిపోము అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం రామచంద్రపురం నియోజవర్గంలో అంగరంగ వైభవంగా జరిగాయి. తొలుత తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో, ఏడో వార్డులోనూ, అన్న క్యాంటీన్ ఆవరణలో, చప్పిడి వారి సావరం, లలితానగర్, పలు వార్డుల్లోనూ ఘనంగా నిర్వహించారు.మంత్రి సుభాష్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరితో కలసి కేకు కోసి సంబరాలు చేశారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఆనందం పంచుకున్నారు. ఈ సంధర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగు కళామతల్లి ముద్దు బిడ్డగా,తెలుగు చిత్ర సీమను ఏకచత్రాధిపత్యంగా ఏలుతూ పేదవారికి సంక్షేమ ఫలాలు దక్కాలనే ఆశయంతో తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా.. కదలిరా అంటూ పార్టీని స్థాపించారు అన్నారు. ముఖ్య మంత్రిగా అప్పట్లో రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలుగుదేశంపార్టీ స్థాపించిన 9 నెలల లోనే అధికారంలోకి వచ్చిన మహా నాయకుడు ఎన్.టి.ఆర్ అన్నారు. పేదలకు కూడు,గూడు, గుడ్డ అందించాలనే నినాదంతో పార్టీని స్థాపించిన మహనీయుడని కొనియాడారు. ఫించను పథకాన్ని తీసుకువచ్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి అని, మహిళలకు ఆస్థి హక్కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అని ఎన్టీఆర్ విశ్వసించిన సిద్ధాంతాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. గత వైసిపి పాలనలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఎన్నో అక్రమ కేసులు బనాయించారని, పార్టీను నామరూపాలు లేకుండా చేస్తామని కుట్రలు పన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు నమ్మిన ప్రజలు అహంకారంతో మితిమీరిన వైసిపి పాలనను భూస్థాపితం చేశారన్నారు. కష్టాలు ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన కార్యకర్తలు అందరికీ మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కోసం శ్రమించిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎన్.టీ.ఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

- చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడవాలనీ టిడిపి నేత చింతల సీతారామయ్య పిలుపు



**పెనుగంచిప్రోలు, మార్చి 29 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెనుగంచిప్రోలు పట్టణంలో పాత సినిమా హల్సెంటర్ లో గల అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి, వాడేరపల్లెలో వున్న ఎన్ టీ ఆర్ విగ్రహం కు తూర్పు దళిత వాడలో వున్న ఎన్ టీ ఆర్ విగ్రహం కు లక్ష్మి నరసింహస్వామి ఆలయం దగ్గర వున్న ఎన్ టీ ఆర్ విగ్రహాలకు స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల. సీతారామయ్య, మాజీ చైర్మన్,కర్ల.వెంకటనారాయణ,మాజీ జెడ్ పీ టీ సి, గజ్జి కృష్ణ మూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి, సుదీర్ బాబు,మాట్లాడుతూతెలుగు జాతి కోసం 1983 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ప్రారంభించి, 9 నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత మాజీముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొనియాడారు.అణగారిన బడుగు బలహీన వర్గాల కోసమే ఎన్టీఆర్ ఈ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఈ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు వచ్చిందన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు ఆశయంగా పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, చంద్రబాబు నాయుడు అడుగు జాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి. సతీష్ కుమార్, చుంచు రమేష్ బాబు,గింజుపల్లి, గోపి, సముద్రాల, రామారావు, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ ఆజాద్, నల్లపు నేని, కొండ, కాకాని, శేష గిరి రావు, నల్లమోలు. నారాయణ, నల్లపునేని, పూర్ణచంద్ర రావు, లగడపాటి, ప్రవీణ్,నీటి సంఘం అధ్యక్షులు కర్ల. నాగేశ్వర రావు, నల్లపునేని, తిరుపతిరావు, నూతల పాటి, కృష్ణ, గింజుపల్లి, వెంకటేశ్వర రావు,పీ. గురవయ్య, కంభం, చిరంజీవి, బాడిశా చిన్న మీరయ్య,ముళ్ల పాటి, ప్రసాద్, ప్రభాకర్, రాము, మాతంగి, కోటి, ముళ్లపాటి, శివాజీ,కోట, రామారావు, ముళ్లపాటి కాటయ్య,జిల్లేపల్లి. ప్రభాకర్, బొడ్డు. శ్రీధర్, ముళ్లగిరి, రాంబాబు, బుద్ధా. రమణ,పంగా. వెంకయ్య, షేక్ అన్సారీ, సుభానీ, జానీ, నాగల్ మీరా, తదితరులు పాల్గొన్నారు,అనంతరం కేక్ కట్ చేసి,స్వీట్స్ పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికులకు 43 మందికి టోపీలు పంపిణీ చేశారు.

## ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా టీడీపీ శ్రేణుల సంబరాలు



**గన్నవరం,మార్చి 29 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ ఏర్పడి 43 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేసర్ పల్లి పంచాయితీ ఆఫీసు వద్ద నందమూరి తారకరామారావు విగ్రహానికి గన్నవరం మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణ ఎన్.టి.రామారావు విగ్రహానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గన్నవరం మాజీ ఎంపీపీ,మాజీ చైర్మన్ పొట్లూరి బసవరావు, కేసరపల్లి సర్పంచ్ మౌనిక , ఉపసర్పంచ్ జాస్తి శ్రీధర్ బాబు గన్నవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజులు పార్టీ శ్రీనివాసరావు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని బాణసంచా కాలుస్తూ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ కొరకు చివరి రక్తపు బొట్టు వరకు పోరాడతామని చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలతో మారు మూగి పోయింది ఆ ప్రాంతం. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు

## ఇంటి పన్నులు తగ్గించాలని ఒక రోజ దీక్ష చేసిన జనసేన చలమలశెట్టి రమేష్ బాబు



**హనుమాన్ జంక్షన్,మార్చి 29 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం బాపులపాడు గ్రామ పంచాయతీ లో గతంలో ఇంటి పన్నులు భారీగా పెంచడం జరిగింది. వీటిపై నెల రోజుల క్రితం బాపులపాడు గ్రామస్తులు గన్నవరం నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇంటి పన్ను ల పెంపుదలపై విచారణ జరిపి పెరిగిన ఇంటి పన్నులను సవరించవలసిందిగా బాపులపాడు గ్రామస్తులు కోరడం జరిగింది.దీనిపై ఇప్పటివరకు ఎటువంటి సమాధానం లేకపోవడంతో శనివారం జనసేన గన్నవరం నియోజకవవర్గం సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు నిరాహారదీక్ష చేపట్టారు. ఏప్రిల్ 14 వ తేదీ లోపు సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.బారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ఇంటి పన్నులు వేశారని అవి తగ్గించాలని కోరారు. ఈ శిబిరంలో మండల జనసేన నాయకులు వడ్డి నాగేశ్వరరావు, వేగుంట రామారావు, వేగి రెడ్డి బాలాజీ,కట్ట నరేంద్ర,జనసేన టౌన్ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్, సింగవరపు సూర్యావతి తదితరులు దీక్షలో పాల్గొన్నారు, వీరికి పలువురు మద్దతు తెలియజేసారు.

## టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం



**పెడన,మార్చి 29 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సన్మానించారు. . ఈ కార్యక్రమంలో బొడ్డు వేణుగోపాల రావు అబ్దుల్ ఖయ్యుమ్( హన్ను )అర్జ నగేష్ చలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ యక్కల శ్యామలయ్య వాహబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యచంద్రులున్నంత కాలం తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుంది

- జెండాను భుజస్కంధాలపై మోస్తున్న కార్యకర్తలే నిజమైన దేవుళ్లు
- ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ మార్చి,మార్చి 29 (వార్తాప్రభ) :**నలభై మూడేళ్లు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుని ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ ఎగరేసిన జెండా ఇప్పటికీ సగర్వంగా ఎగురుతూనే ఉందన్నారు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.శనివారం టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా నందిగామ టౌన్ పలు (13,10,7) వార్డులలో మరియు రైతు పేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండాను సౌమ్య ఎగురవేశారు.అనంతరం పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అలానే మాజీ మంత్రి తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా కూటమి నేతలతో కలసి తెలియజేశారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే పేదలకు ఓ భరోసా. కడుపు నిండా తిండికి%ొ%కట్టుకోవడానికి గుడ్డకి.. ఉండటానికి ఇంటికి చింత పడాల్సిన అవసరం లేనంత ధైర్యం పేదలకు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.నాడు ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం.. పథకం ఇప్పటికీ కొనసాగుతుందంటే టీడీపీ ముద్ర ఏ స్థాయిలో ఉందో చెప్పాల్సిన పని లేదు. ఒకప్పుడు మద్రాసీలు అనే ముద్ర ఉన్న తెలుగువారిని.. మద్రాసీలు కాదు..తెలుగు వారు అని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా చేయాలనేది ఎన్టీఆర్ తపన. ఆ విషయంలో ఆయన అడుగుజాడల్లో పార్టీని నడుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగువారంటే ..తెలుగు వారే అన్న అభిప్రాయాన్ని తీసుకువచ్చారన్నారు.పేదలకు సంక్షేమం కాదు వారిని ఆర్థికంగా, సామాజికంగా కూడా పైకి తీసుకువచ్చే విధానాలను టీడీపీ పాటిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన లక్ష్యాన్ని వంద శాతం సాధించడానికి ..ఎప్పుడూ సరైన దారిలోనే వెళ్తోందన్నారు.ఇప్పటికీ.. ఎప్పటికీ ప్రజా సంక్షేమం.. ప్రజాభివృద్దే లక్ష్యంగా టీడీపీ ముందుకెళుతుందన్నారు. అదే పార్టీ వ్యవస్థాపకుడు మహనీయుడు ఎన్టీఆర్కు ఇచ్చే అసలైన గౌరవమన్నారు.

## జ్ఞానదా కల్చరల్ ట్రస్టు,సంస్కృతి విద్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

- చిన్నారులలో ఉన్నటువంటి పాటు సృజనాత్మకతను బాహ్య ప్రపంచానికి తెలియజేయడమే మా ఉద్దేశం: సంధ్య రాణి




**హనుమాన్ జంక్షన్,మార్చి 29 (వార్తాప్రభ) :** ఉగాది పండుగ విశ్వావసు నామ సంవత్సరంను పురస్కరించుకుని జ్ఞానదా కల్చరల్ ట్రస్టు మరియు సంస్కృతి విద్యాలయ సంస్థలు హనుమంతరాయ గ్రంథాలయంలో సాంప్రదాయ నృత్యం, సంగీతం, వాయిద్య సంగీతం, భగవద్గీత శ్లోకాలు, సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించారు. 200 మంది విద్యార్థులు పాల్గొనగా , 500 మంది కి పైగా వీక్షకులు , తల్లిదండ్రుల సమక్షంలో తెలుగు తనం ఉట్టిపడేలా సాంస్కృతిక పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబిటస్ వరల్డ్ స్కూలు మరియు పి ఎం జె జ్యుయలర్స్ సహ నిర్వాహకులుగా వ్యవహరించగా, బుల్లి తెర నటులు, అభిషేకం హీరో నాగ సాయినాథ్ , జిజ్ఞాస వ్యవస్థాపకులు భార్గవ్ ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. భగవద్గీత పోటీల్లో పెద్ద మొత్తంలో స్కాట్స్ పైన్ స్కూల్ విద్యార్థులు పాల్గొని అధిక మొత్తంలో బహుమతులు గెలవడం గమనార్హం.ఈ సందర్భంగా కార్యనిర్వాహకరాలు సంధ్యా రాణి మాట్లాడుతూ, ఇంత మంచి కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు పాల్గొనుటలో సహకరించిన వారి తల్లిదండ్రులకు, గురువులకు, నృత్య కళాకారులకు ఎంతగానో మా సంస్కృతి విద్యాలయ ఋణపడి ఉంటుందని , ప్రతిభ వున్న విద్యార్థులకు సకల సౌకర్యాలతో మంచి వేదిక అందించి వారిలో వున్న సృజనాత్మకతను బాహ్య ప్రపంచానికి తెలియజేయండం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని, ఇకముందు కూడా హిమబిందు తో కలిసి ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ , సాంప్రదాయ కళలకు ఆదరణ పెరిగేలా మా వంతు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమం పూర్ణచంద్రరావు ,రవి అధ్యక్షతలో కనువిందుగా జరిగింది.

## టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**విజయవాడ సెంట్రల్, మార్చి 29 (వార్తాప్రభ) :** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రైల్వేస్టేషన్ గడియారం స్థంభం వద్ద ఆటో యూనియన్ ప్రెసిడెంట్, దండూరి శ్రీను, సెక్రటరీ ఉప్పు శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి, ముఖ్యఅతిదిగా సెంట్రల్ నియోజకవర్గం టి ఎన్ టి యు సి అధ్యక్షులు, గరిమెళ్లచిన్నా హాజరై కార్మికులు అందరికి తెలుగుదేశం పార్టీ, 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకారామారావు చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. తదనంతరం కేక్ కట్ చేసి, కార్మికులకు స్వీట్స్ మరియు ఫ్రూట్స్ పంపిణి చేయడం జరిగింది. తదనంతరం గరిమెళ్ల చిన్నా మాట్లాడుతూ అనాడు ఎన్ టి ఆర్ పార్టీ స్థాపించిందే బడుగు బలహీన వర్గాల కోసం, కార్మికుల కోసమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే కొత్త సంస్కరణలు తీసుకువచ్చి, పేద, బడుగు బలహీన వర్గాలకు. కార్మిక, కర్షక, రైతు కూలీలకు, అండగా నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు అలాంటి పార్టీలో ఉంటూ యూనియన్ లో ఉండటం మన అందరికీ కూడా గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ నియోజకవర్గం టి ఎన్ టి యు సి, నాయకులు,కార్యకర్తలు, కార్మికులు పాల్గొని,తెలుగుదేశం పార్టీ43వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అవనిగడ్డ,మార్చి 29 (వార్తాప్రభ) :** తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం అవనిగడ్డ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. గ్రామగ్రామాన పార్టీ శ్రేణులు టిడిపి జెండా ఆవిష్కరించి , వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## కొబ్బరి చెట్టు మీదనుంచి పడి వ్యక్తి మృతి



**మైలవరం,మార్చి 29 (వార్తాప్రభ) :** కొబ్బరి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారిపడి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం చంద్రాల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జి.కొండూరు మండలం వెంకటాపురం గ్రామంలో నివాసం ఉంటున్న లంక వెంకటేష్ (26) వృత్తిరీత్యా ఆటోడ్రైవర్ అని అతనికి సుమారు 3 సంవత్స రాల క్రితం మైలవరం మండలం చంద్రాల గ్రానికి చెంది లంక లక్ష్మి రేణుక తో వివాహం అయ్యింది.ప్రస్తుతం వేసవికాలం కావడంతో వెంకటేష్ కొబ్బరికాయలు కోసి కోట్లకి వేస్తున్నాడు.ప్రతి రోజు లాగానే మార్చి 29 వ తేదీ శుక్రవారం కొబ్బరికాయల కోసం చంద్రాల గ్రామం లో కొబ్బరి చెట్టు ఎక్కి కొబ్బరికాయ గెల కోస్తుండ గా ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయాడు. దీంతో తలకి తీవ్ర గాయం అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి భార్య లంక లక్ష్మి రేణుక ఫిర్యాదు పై మైలవరం ఎస్.ఐ సుధాకర్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా టీడీపీ 43 వ ఆవిర్భావ దినోత్సవం

- కుంటముక్కలలో ఎన్టీఆర్ కు నివాళులర్పించిన నేతలు




**జి.కొండూరు,మార్చి 29 (వార్తాప్రభ) :** జి.కొండూరు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మండలంలోని కుంటముక్కల గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్ పార్టీ నాయకులు సుఖవాసి శ్రీహరి ,లంక నాగేశ్వరరావు , ఎంపీటీసీ సభ్యురాలు సంధిపాము జయలక్ష్మి,మనం నాగేశ్వరరావు ,దుర్గారావు ,ఎడవల్లి వెంకటేశ్వరరావు తదితర నాయకులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. పార్టీ స్థాపన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైలవరం నియోజకవర్గ డాక్టర్స్ విభాగం అధ్యక్షులుగా కోలకాని



**మైలవరం,మార్చి 29 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గ డాక్టర్స్ విభాగం అధ్యక్షులుగా ఇబ్రహీం పట్నం గ్రామానికి చెందిన కోలకాని శ్రీనివాస రావు నియమితుల య్యారు.ఆ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షుల లిస్ట్ ను పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి గురువారం విడుదల అయ్యింది.జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు కోలకాని శ్రీనివాసరావు పార్టీకి అనేక రకాలుగా సేవలందించారు. ఆయన సేవల ను గుర్తించిన పార్టీ అధిష్టానం శ్రీనివాసరావు ను మైలవరం నియోజకవర్గ డాక్టర్స్ అనుబంధ విభాగం అధ్యక్షులుగా నియమించింది.తనకు ఈ పదవి రావడానికి కారకులైన మైలవరం నియోజక వర్గ ఇంచార్జి జోగి రమేష్,జోగి రాము, మేడపాటి నాగిరెడ్డికి కోలకాని ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధ్యక్షత కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని శ్రీనివాసరావు అన్నారు.

## వెంకటాపురంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

- ఎన్టీఆర్ కు నివాళులర్పించిన నేతలు



**జి.కొండూరు,మార్చి 29 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం వెంకటాపురం గ్రామంలో తెలుగుదేశం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనం గా జరిగాయి.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జురు రవి కుమార్ (వెంకయ్య),లంక రామకృష్ణ వరప్రసాద్, ఏ ఎం సి మాజీ చైర్మన్ వుయ్యూరు వెంకట నరసింహారావు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎన్ ఎస్ పి ప్రెసిడెంట్ కేసరి వెంకటేశ్వర రెడ్డి పార్టీ నాయకులు చెర్వుప్రెసిడెంట్ పుల్లారెడ్డి, బూత్ కన్వీనర్ ప్రత్తిపాటి ప్రసాద్, సెక్రటరీ ప్రత్తిపాటి మరియన్న, ఉమ్మడి రమేష్, ఏరువ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్లో టేబుల్ ఎజెండా పై రగడ

- చైర్పర్సన్ ఆదేశాలను భేఖతర్ చేసిన కమిషనర్
- మున్సిపల్ అధికారుల తీరుపై కౌన్సిల్ సభ్యుల ఆగ్రహం




**పెడన,మార్చి 29 (వార్తాప్రభ) :** పెడన పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం నాడు కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఇందులో భాగంగా 6 అజెండాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం కొరకు ఉంచారు. పెడన మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పట్టణంలోని తామరచెరువు సమీపం లో గల పెడన మున్సిపాలిటీకి చెందిన సర్వేనెంబర్ 366/బి లో గల సుమారు 18 సెంట్లు స్థల వివాదం ప్రస్తావనకు వచ్చింది.అప్పటి చైర్మన్ బండారు ఆనంద్ ప్రసాద్ విజిలెన్స్ %ఄ% ఎన్ఫోర్స్మెంట్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా సదరు డిపార్ట్మెంట్ వారు 2017 వ సంవత్సరంలో బొడ్డు వేణుగోపాలరావు పై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా అది ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో 9వ వార్డు కౌన్సిలర్ గరికముక్కు చంద్రబాబు బొడ్డు వేణుగోపాలరావు పై సివిల్ అండ్ క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పెడన పురపాలక శాఖ కమిషనర్ కు లిఖితపూర్వకంగా జనవరి నెలలో ఫిర్యాదు చేశారు. ఇందుకు కమిషనర్ దీనిపై లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని తెలుపగా లీగల్ ఒపీనియన్ లో కూడా వేణుగోపాలరావు పై చీటింగ్ ల్యాండ్ గార్బిన్ యాక్ట్,రిజిస్ట్రేషన్ యాక్ట్ చట్టాల కింద చర్యలు తీసుకోవచ్చునని గత నెల 5వ తేదీన తెలిపారు. ఈ విషయాన్ని కౌన్సిల్ సభ్యులు ఆమోదం కొరకు ఎజెండాలలో ఈ అంశాన్ని చేర్చాల్సి ఉండగా కమిషనర్ మాత్రం జాప్యం చేయడంపై కౌన్సిల్ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో అజెండాలలో ఈ అంశాన్ని పొందుపరచలేదు మరల శనివారం జరిగిన అత్యవసర సమావేశంలో కూడా ఈ అంశాన్ని పొందుపరచపోవటంపై కమిషనర్ పాత్ర పై కౌన్సిల్ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. కబ్జా జరిగిన సమయంలో గతంలో కమిషనర్ గా ఇదే గోపాలరావు ఉన్నాడని అప్పుడు ఆ వ్యవహారం లో సస్పెండ్ కూడా అయ్యారని కౌన్సిల్ సభ్యులు గుర్తు చేశారు

**టేబుల్ ఎజెండా రగడ :** సుమారు 90 లక్షల విలువచేసే మున్సిపాలిటీకి చెందిన ఆస్తిని కబ్జా చేస్తే కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తడం పట్ల అసహనం చెందిన తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ గరిక ముక్కు చంద్రబాబు ఏడవ వార్డు కౌన్సిలర్ కటకం ప్రసాద్ టేబుల్ ఎజెండా రూపంలో సభలో పెట్టవలసిందిగా చైర్పర్సన్ ని కోరారు. వెంటనే చైర్పర్సన్ కటకం నాగకుమారి అంశాన్ని టేబుల్ ఎజెండా రూపంలో ప్రవేశ పెట్టవలసిందిగా కమిషనర్ మన్నెం గోపాలరావుని ఆదేశించారు. ఈ మేరకు సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. అయితేకమిషనర్ చైర్పర్సన్ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ఆ అంశాన్ని ఇప్పుడు పెట్టలేనని మరలా వచ్చే సభలో ప్రవేశపెడతానని చెప్పారు. నేపథ్యంలో సభలో టేబుల్ అజెండాపై చాలాసేపు రగడ నడిచింది. చివరికి కమిషనర్ మాటే నెగ్గింది.

**భూ కబ్జా నిజమే కమిషనర్ ..**పెడన మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మున్సిపల్ స్థలాన్ని 18 సెంట్లు స్థలాన్ని ఆక్రమించి ఎనిమిది మందికి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించడం నిజమేనని దీనిని విజిలెన్స్ అధికారులు నిర్ధారించారని పెడన మున్సిపల్ కమిషనర్ గోపాలరావు విజిలెన్స్ అధికారులు నుండి వచ్చిన లేఖను సభలో చదివి వినిపించారు.వైస్ చైర్మన్ ఖాజా మాట్లాడుతూ పెడన మహాత్మా గాంధీ భవన సముదాయంలో షాపులు అద్దెకు తీసుకున్న వారు ఎదర రేకుల షెడ్లు వేయడాన్ని ఆయన విమర్శించారు. గజిట్ ప్రకారమే హద్దు చెల్లిస్తున్నప్పుడు ఎదర రేకులు తీసేయాలని ఆయన అధికారులను కోరారు. 19వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల జయేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఆర్వీలు పాట పాడుకున్నవారు సకాలంలో డబ్బు చెల్లించడం యడల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 12 వ వార్డు కౌన్సిలర్ మట్ట శివ పావని మాట్లాడుతూ సామాన్యులు నుండి ముక్కు పిండి ఇంటి పన్ను వసూలు చేస్తున్నప్పుడు ఎటువంటి మున్సిపల్ అనుమతులు లేకుండా పల్లోటి స్కూల్లో భవనం నిర్మించినప్పటికీ ఇప్పటివరకు కనీస పన్ను కూడా వసూలు చేయలేకపోవడంపై మున్సిపల్ అధికారుల తీరుపై ఆమె ధ్వజమెత్తారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188